# ఆహ్వానము

# అజో – విభొ – కందాళం ఫౌండేషన్
**(APPAJOSYULA - VISHNUBHOTLA - KANDALAM FOUNDATION)**

## రజతోత్సవ సమారోహ శుభాహ్వానం

"సంస్కృతి" సంగీత, సాహిత్య, నృత్య, నాటక సంస్థ, గుంటూరు వారి సహకారంతో....

25వ వార్షికోత్సవం

**సాహితీ సాంస్కృతిక సదస్సులు, తెలుగు రాష్ట్రాలస్థాయి నాటిక పోటీలు**

**రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారాలు**
(Rangasthala Sevamurthi Lifetime Achievement Awards)

**"సరిలేరు నీకెవ్వరు"** విశిష్ట రంగస్థల పురస్కారం
(Theatre Achievement Award)

**విశిష్ట సాహితీమూర్తి - ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కారాలు**
(Literary Lifetime Achievement - Pratibhamurthi Lifetime Achievement Awards)

వేదిక : శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరం, మార్కెట్ సెంటర్, గుంటూరు.

జనవరి 4 నుండి 7వ తేది వరకు 2018

నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలతో

**మీ అందరికీ ఇదే మా ఆహ్వానం**

Please visit our website : www.avkf.org

# అజో-విభొ-కందాళం ఫౌండేషన్ ఆశయం

అప్పాజోస్యుల-విష్ణుభొట్ల-కందాళం ఫౌండేషన్ స్థాపనాశయం ఏమంటే ప్రతిభామూర్తులైన తెలుగువారిని సత్కరించుకోవడం. వారు ఏ రంగానికి చెందినవారైనా ఉపజ్ఞాన్వితమైన ప్రతిభను ఆవిష్కరించినవారైతే వారికి చంద్రునికో నూలుపోగు సమర్పించినట్లు వారి జీవితకాల కృషిని గుర్తించి గౌరవిస్తున్నట్లు ఒక సభ జరపడం, సన్మాన పత్రం సమర్పించడం, జ్ఞాపికతో గౌరవించడం, ఉడతాభక్తిగా నగదు కూడా కొంత అర్పించి సత్కరించడం.

నాగరిక దేశాల వారు, నాగరిక భాషా సంస్కృతులవారు ఈ విధంగా తమవారైన ప్రజ్ఞాశాలురను సత్కరించుకోవడం ఆనవాయితీయే. అమెరికా వంటి దేశంలోనైతే ఈ 'లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు' బహుళప్రచారంగా కనపడుతుంది, వినపడుతుంది.

ఆత్మశ్లాఘ కోసం కాదు అప్పాజోస్యుల-విష్ణుభొట్ల-కందాళం ఫౌండేషన్ ఆవిర్భవించింది. ఆర్తితో, తన భాషా సంస్కృతులవేత్తలను, గొప్ప కళాకారులను అర్చించుకోవాలన్న తపనతో రూపుదిద్దుకొని, పాతికేళ్ళ క్రితం తన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. తమ తమ కళా సాహిత్య సామాజిక సేవా రంగాలలో అత్యున్నతమైన కృషి చేసిన వారిని వినమ్రంగా మమత్వంతో సత్కరిస్తున్నది. అజో-విభొ-కందాళం స్థాపకుల కంటే, ప్రవర్తకుల కంటే, సంపన్నులు, సమర్థులు, వదాన్యులు, అభిరుచి నిర్దేశకులు తెలుగువారిలో ఇంటా బయటా ఎందరో వున్నారు. అటువంటివారికి ఉత్సాహం కలగడానికీ, వారు ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాలు మరింత చేపట్టడానికి, సాహితీవేత్తలను, కళాశీలురను మరింత గౌరవించడానికి తమ కృషికి నాంది పూజగానైనా ఉపకరించగలదని అజో-విభొ-కందాళం వారి అభిమతం, వినయపూర్వకమైన అభిలాష.

తాము పుట్టి పెరిగిన భాషా సంస్కృతులను అజో-విభొ-కందాళం ఫౌండేషన్ ఎంతగానో అభిమానిస్తుంది. గతానికీ, ఆగతానికీ సుకర సుందరమైన అనుసంధాన సంస్కార దృష్టి, సాహిత్యానికి అత్యంత అవసరమని అజో-విభొ-కందాళం భావిస్తున్నది. మేధకూ, హృదయానికీ సుందరమైన తాదాత్మ్యాన్ని అభిలషిస్తున్నది. ఆ దిశగా జరిగే కృషిని ఆదర్శీకరిస్తున్నది. ఉడతాభక్తిగా తమ పనికి ఉపక్రమిస్తున్నది, శ్రమిస్తున్నది. వినడం కన్నా చూడడం ఎక్కువ ప్రభావశీలం అన్నారు శ్రీ రామకృష్ణ పరమహంస. చదవడం కన్నా చూడడం త్వరితగతిని సంఘర్షణలను, దృశ్యప్రక్రియా రూపకమైన నాటికలను ప్రతి సంవత్సరం ప్రోత్సహిస్తున్నది ఫౌండేషన్. నాలుగు రోజులపాటు జరిగే అజో-విభొ-కందాళం ఫౌండేషన్ ఆనువార్షిక కళా సాహిత్య సాంస్కృతికోత్సవాలలో భాగంగా మూడు రోజులు సమకాలీన సమాజాన్ని ప్రభావితం చేస్తున్న జీవన వాతావరణాన్ని ప్రతిబింబించే నాటికలను ప్రోత్సహించి, రాయించి ప్రదర్శన పోటీలను నిర్వహిస్తోంది. వీటికి ప్రత్యేకమైన పురస్కారాలందిస్తోంది. ఇక తమ తమ ప్రతిభా వికాస కళారంగంలో ముప్పై నలభై ఏళ్ళుగా కృషిచేసిన సాహితీమూర్తులు, కళాస్రష్టలు, పరిపాలనాధికార సమాజసేవాశీలురు, దేశహితైక తత్పరులు వంటి వివిధ రంగాలలో తమదైన ముద్రను, శైలిని, ప్రజ్ఞను ఆవిష్కరించిన వారిని సమ్మానించడం ధ్యేయంగా చూసుకుంటూ ఆ పనిని నిర్వహిస్తున్నది.

తెలుగువారు తొమ్మిది కోట్ల పైనే ఉన్నారని సంఖ్యాపరమైన అధ్యయన నివేదికలు చెబుతున్నాయి. అంటే యూరోపులోని అనేకానేక దేశాల కన్నా, జాతులకన్నా తెలుగువారు అధిక సంఖ్యాయుతమన్నమాట. తెలుగు జాతి, తెలుగు సంస్కృతి భారతదేశంలో అత్యంత ప్రాచీన జాతులలో, తెగలలో భాషా సంస్కృతుల పరిగణనలో ఒకటిగా గుర్తింపు పొందింది.

మేం తెలుగువాళ్ళం. తెలుగు సాహిత్యం – తెలుగు సంస్కృతి, తెలుగువారి సంస్కారమహితమైన – సామాజిక విహితమైన జీవనయానం మాకు అభీప్సితం. తెలుగుల అభ్యుదయం – పేరు ప్రతిష్ఠలు – విలక్షణ వ్యక్తిత్వం, కళా – సాహిత్య – సంగీతాది వివిధ జీవన రంగాలలో వారు సాధించిన ఘనతలు – గౌరవాలు మేము ఎంతో ఇష్టంగా చెప్పుకుంటాం. వాళ్ళకు సర్వాత్మనా నమస్కరిస్తాం – సత్కరిస్తాం, సవినయంగా...

**అజో-విభొ-కందాళం ఫౌండేషన్**



రజతోత్సవ సమారోహం దిగ్విజయం కావాలని ఆకాంక్షిస్తూ...
**వాసిరెడ్డి విద్యాసాగర్, ఛైర్మన్ : వి.వి.ఐ.టి. కాలేజి, నంబూరు**

# ప్రతిభామూర్తులు

అప్పాజోస్యుల-విష్ణుభొట్ల-కందాళం ఫౌండేషన్ 1993లో ఆవిర్భవించింది. 1994వ సంవత్సరం నుంచి సాహిత్య సాంస్కృతిక నాటకరంగ కార్యక్రమాలు, పుస్తక ప్రచురణలు నిర్వహిస్తున్నది. ప్రతి సంవత్సరం తెలుగునాట ఒక్కొక్క నగరంలో సభలు ఏర్పాటు చేసి నాటక పోటీలు, తెలుగు వెలుగులకు సత్కార కార్యక్రమాలు జరుపుతున్నది. ఇప్పటి వరకూ అజో-విభొ-కందాళం ఫౌండేషన్ వరుసగా హైదరాబాదు, విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, భీమవరం, హైదరాబాదు, విజయనగరం, తెనాలి, కాకినాడ, నిజామాబాద్, చీరాల, ఏలూరు, కడప, హైదరాబాద్, బాపట్ల, శ్రీకాకుళం, అనంతపురం, పొన్నూరు, అనకాపల్లి, చిలకలూరిపేట, పాయకరావుపేట పట్టణాలలో ప్రతిభామూర్తి పురస్కారోత్సవాలు నిర్వహించింది. 1994 నుంచి 2017 వరకూ ప్రతిభామూర్తి జీవితకాల సాధన పురస్కారం పొందిన వరిష్ఠుల సంక్షిప్త పరిచయాలు ఇక్కడ పొందుపరుస్తున్నాము.



## శ్రీ ధారా రామనాథశాస్త్రి

(1994 – హైదరాబాద్)

కవి, భావుకుడు, ఉత్తమశ్రేణి అధ్యాపకుడు, మనస్వి. తెలుగు సాహిత్యంలో శ్రీకృష్ణతత్త్వాన్ని లోతుగా అధ్యయనం చేసి, పరిశోధనాత్మకంగా విశ్లేషించి పిహెచ్.డి పట్టా పొందినవారు శ్రీ ధారా రామనాథశాస్త్రి, ఆధునిక కాలాన వీరి విశిష్టత ఏమంటే, అలనాటి భరతమునిప్రోక్త దశవిధ రూపకాలకు తోడు మరొక రూపకాన్ని సృష్టించడం. అవధానాలలో సమస్యాపూరణం, ఆశుకవితా ప్రక్రియల లాగానే రూపక ప్రదర్శనలలో నాట్యావధానమనే సరికొత్త రూపక రూపం సృష్టించారు సద్యఃరూపకావిష్కృతి అన్నమాట ఇది. కోరినవారికి కోరిన సన్నివేశాన్ని అంటే ఏకదేశ రూపకోచిత వస్తు సంవిధానంతో అవ్యవధానంగా సాధ్యమైనంత ఆహార్యం, పాత్రాభినయం అప్పటికప్పుడు సంతరించుకొని సందర్భానికి తగిన సంభాషణలు ఆశుప్రాగల్భ్యంతో సమకూర్చుకుంటూ నవరసభరితంగా ఆ సన్నివేశాన్ని ప్రదర్శించడం. ఇది ఏకపాత్రాభినయమో, ద్విపాత్రా ఏకపాత్రక వాచికాంగిక భావ ప్రపూర్ణ ప్రదర్శనమో అయివుంటుంది. అప్పటికప్పుడు ఆయా పాత్రల మనోభావాలు, సన్నివేశ గత సంఘర్షణలు, సద్యఃస్ఫోరకంగా కనీసమైన ఆహార్య భంగిమలు తమ సృజనాత్మక శేముషీవిలసితంగా ప్రదర్శించడమే ఈ నాట్యావధానం విశిష్టత. ఈ నాట్యావధానాన్ని ఆంధ్రదేశమంతా ఎంతో ప్రశంసించింది.



## శ్రీ పీసపాటి నరసింహమూర్తి

(1995– విశాఖపట్టణం)

పద్యాన్ని రాగ భావయుక్తంగా చదవడంలో వీరికి సాటి సమకాలిక తెలుగు నటులలో మరి ఒకరు లేరు. తెలుగు పద్యనాటకాన్ని ఊరూరా వాడవాడ ప్రాచుర్యానికి తెచ్చిన మహాప్రతిభులైన తెలుగు రంగస్థల నటులలో వీరు ఒకరు. తెలుగు నాటకాల కొన్ని పౌరాణిక పాత్రలు వీరి కోసమే ఆయా నాటక రచయితలు సృష్టించారా అన్నంత విశిష్టంగా ఉంటుంది వీరి పాత్ర పోషణ. ఇరవయ్యో శతాబ్ది తెలుగు నాటక చరిత్రలో జేగీయమానమైనది తిరుపతి వేంకటకవుల నాటక రచన ప్రతిభ. అర్ధ శతాబ్దికాలం వారి నాటకాలతో నాటక సమాజాలు బహుసమ్మోహితమైనాయి. తెలుగు ప్రేక్షకులచే అత్యంత సమాదృతమైనాయి. ఎవరి నోట విన్నా తిరుపతి వేంకటకవుల మహాభారతేతివృత్తి పాండవోద్యోగవిజయనాటకాల నుంచి పద్యాలు వినపడుతుండేవి. ఆ నాటకాలు ఎవరు బాగా ప్రదర్శించగలరు? పాత్రధారణ చేయగలిగే విశిష్ట ఉపజ్ఞాన్విత ప్రజ్ఞాశాలులెవరు? అని గొప్ప గొప్ప నాటక కంపెనీలవారు ప్రదర్శనల పోటీలు జరుపుతుండేవారు. అటువంటి పోటీలో స్వయంగా శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి మహోదయుల సమక్షంలోనే జరిగిన ప్రదర్శనలో ఆయన మెప్పుపొందిన మహానటుడు శ్రీ పీసపాటి నరసింహమూర్తి. శ్రీకృష్ణ పాత్రధారణలో వాచికాంగిక అభినయంలో వీరిది ఒక ప్రత్యేక శైలి. వేలాది నాటక ప్రదర్శనలలో తమ మహాప్రతిభకు ఆంధ్రదేశంలో వీరు నివాళులందుకొన్నారు. పద్యనాటకమంటే, అందునా పౌరాణిక నాటకమంటే ఏమీ అభిరుచి లేనివారు కూడా వీరు పాత్రధారణ చేసిన నాటకం చూస్తే ముగ్ధులవుతారు. ఈ కుశీలవ విద్యాపరిపూర్ణతకు తోడు వీరు వేద పండితులు కూడాను.

రజతోత్సవ సమారోహం దిగ్విజయం కావాలని ఆశిస్తూ...
**మెస్సర్స్. ఆదిత్య రియల్టర్స్, గుంటూరు – దొడ్డా వెంకటేశ్వరరెడ్డి**

## శ్రీ మధురాంతకం రాజారాం



(1996–విజయవాడ)

తెలుగు కథను అభిమానించే వారికి మిక్కిలి అభిమానపాత్రుడు రాజారాం. అర్ధశతాబ్దంపాటు ఆంధ్రుల హృదయాలలో కథారచయితగా పదిలమైన స్థానాన్ని ఏర్పరచుకున్నవాడాయన. తెలుగు నుడికారం, తెలుగువారి కుటుంబజీవనం, తెలుగువారి పల్లెపట్టులు, తెలుగువారి చమత్కార చారు సంభాషణం, తెలుగువారి చిత్తవృత్తి, తెలుగువారి సౌశీల్యం, తెలుగువారి హృదయావిష్కరణ శ్రీ రాజారాం కథలలో కనపడినంతగా ఆయన సమకాలీన, అవాంతరకాలీన రచయితల కథలలో కనపడవనడం సాహసం కాదేమో! 20వ శతాబ్దపు అగ్రశ్రేణి తెలుగు కథారచయితలలో ఆయన ఒకరు. ఈ శతాబ్దంలో 20 మంది తెలుగు కథారచయితలను ఎంపిక చేయవలసి వస్తే అందులో ఆయన పేరు తప్పకుండా ఉంటుంది. తెలుగు కథని ఇష్టంగా చదివే ఏ పాఠకుడైనా, ముఖ్యంగా కిందటి తరం పాఠకుడు శ్రీ రాజారాం ప్రస్తావన వస్తే వెంటనే ఆయనవి ఒకటి రెండైనా కథలు ప్రస్తావించకుండా ఉండడు. నాజూకైన శైలి, నిత్య నూతనమైన పరిశీలన, రమణీయమైన వస్తు సంవరణం, సిద్ధాంతాల గాలి సోకని పరిశుభ్రత, అన్నిటికన్నా ముఖ్యంగా ఆర్ద్రత, వాచికంగా కాక రోచకంగా మానవత్వ సంస్కారోద్బోధక నైపుణ్యం, రాజారాం కథలను రాణింపచేసాయి. మూడు వందలకు పైగా కథల్ని శ్రీ రాజారాం వివిధ పత్రికల్లో ప్రచురించారు. అందులో 30 కథలైనా చాలా గొప్పవి. ఆయన ప్రత్యే శైలిని, ముద్రను, వ్యక్తిత్వాన్ని ప్రస్ఫుటం చేస్తాయవి. పూవులో తావిలా అంతర్గర్భితంగా ఆయన 'తనం' కథలో కనపడడం రాజారాం ప్రత్యేకత. సున్నితమైన హాస్యంతో బరువైన కథలను కూడా ఆహ్లాదకరంగా చదివిస్తాయి. యాంత్రికమైనవి కాక మాంత్రికమైనవి ఆయన కథలనిపిస్తాయి. మాంత్రికమంటే గారడి అని కాదు, మంత్రపూతమైన ప్రసన్న చిత్తతతో రాసినవి అని. కథారచయితలకొక గురుపీఠం శ్రీ మధురాంతకం రాజారాం.

## శ్రీ మహీధర రామమోహనరావు



(1997–తిరుపతి)

స్వాతంత్ర్యోద్యమ యోధుల తరానికి చెందినవారు శ్రీ మహీధర రామమోహనరావు. పాతకొత్తల మేలు కలయికకు ఈయన ఒక సాహిత్య ప్రతీక, సమాజవాదం ఈయన రచనకు ఆధారం, ప్రాణం. సుమారు 10 నవలలు రాశారు. అన్నిటా సామ్యవాద సౌమ్యవాద ధోరణి నిండుగా కనిపిస్తూ ఉంటుంది. ఆధునిక సంస్కార సమాజానికి హర్షోత్ఫుల్ల స్వాగతం చెపుతుంది వీరి అంతరంగం. వామపక్ష సామాజిక సిద్ధాంత నిరూపణం పట్ల మక్కువ ఉన్నా శిల్పానికి లోటు రానివ్వవు వీరి రచనలు. 20వ శతాబ్దపు భారతదేశ స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా మోహరిస్తున్న కాలంలోనే వామపక్ష సిద్ధాంతాలు కూడా ఆ ఉద్యమాన్ని ప్రభావితం చేశాయి. కార్మిక కర్షకోద్యమాలు, పారిశ్రామిక ఉత్పత్తిపరమైన సంఘర్షణలు, రైతుకూలీ సంఘాల సంఘటితోద్యమాలు, స్త్రీల కుటుంబ హక్కులు, సామాజిక హక్కుల గూర్చి వామపక్ష సిద్ధాంత భావజాలం తెలుగునాట విరివిగా ప్రచారం చేయడానికి సామ్యవాద రచయితలు పూనుకున్నారు. పల్లెపల్లెలు తిరిగి తిరగబడవలసిందిగా ప్రబోధించారు. ఇతర దేశాల విమోచనోద్యమాల రహస్యపు తిరుగుబాట్లను గూర్చి చెప్పారు. సమసమాజ నిర్మాణం గూర్చి కలలు కన్నారు. శ్రీ మహీధర రామమోహనరావు తెలంగాణాలో జరిగిన భూస్వామ్య వ్యతిరేకోద్యమాన్ని గూర్చి మూడు చక్కని నవలలు రాశారు. స్వాతంత్ర్యానంతర నూతన ధనికవర్గపు ఆగడాలను గూర్చి, దోపిడీ గూర్చి, రౌడీమూకల గూర్చి కూడ కొన్ని నవలలు రాశారు.

## శ్రీ నండూరి రామమోహనరావు



(1998–రాజమండ్రి)

ఆధునిక భారతదేశంలో స్వాతంత్ర్యం రాక పూర్వం, వచ్చిన తర్వాత కూడా పత్రికా రంగంలో తెలుగువారు అత్యంత ప్రతిభావంతులుగా పేరు పొందారు. భారతదేశంలో అగ్రశ్రేణి పత్రికారంగ ప్రముఖులుగా పేరొందిన తెలుగువారి సంఖ్య అన్ని రాష్ట్రాలవారికన్నా అగ్రగణ్యం. ఉత్తర భారతాన్నీ, దక్షిణాదినీ కూడా వారు గొప్పగా ప్రభావితం చేశారు. స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపారు; విశిష్టమైన కృషి చేశారు. ఈ విధంగా తెలుగునాట రెండో తరం ప్రముఖ పాత్రికేయులలో మొదటివారు శ్రీ నండూరి రామమోహనరావు. ఆంధ్రదేశం నుంచి సమకాలీన పత్రికా సంపాదకులలో ఎంపిక చేయవలసి వస్తే ఆయన మొదటివారుగా వస్తారు. కేవలం పత్రికా సంపాదకుడు, సామాజిక రాజకీయ వ్యాఖ్యాత, ప్రముఖ సంపాదకీయ సంధాయకుడు మాత్రమే కాకుండా సాహిత్యంలో కూడా వీరి స్థానం పదిలమైనది. ఎన్నో పత్రికలలో పనిచేసినప్పుడు వాటిని సాహిత్య సువాసితం చేశారు. జీవజాతి పరిణామవాదాన్ని తేటతెల్లంగా తెలుగులో చెప్పిన ఖ్యాతి వీరికి దక్కింది. వీరు స్వయంగా కవి, సంగీతజ్ఞుడు, లలితకళావేత్త, భావుకుడు, వాగ్మి. శ్రీ రామమోహనరావు ముఖ్యంగా శాస్త్రీయ విజ్ఞానాన్ని, తత్త్వ శాస్త్రాన్ని, మానవశాస్త్రాన్ని, విశ్వ సాహిత్యాన్ని సృజన సాహిత్యంగా రూపొందించగల ప్రతిభ సమకాలీనులలో వీరికొక్కరికే చెల్లింది. సుమారు అర్ధశతాబ్ది ఈయన తెలుగు పత్రికా ప్రపంచానికి విశిష్టమైన సేవలందించారు. సృజనాత్మకత వీరి రచనలలో జీవనాడి. ఆధునిక తెలుగు సాహిత్యంలో వైవిధ్య పూరితమైన వ్యాసరచనకు ప్రతిభావంతమైన ఒరవడి దిద్దినవారు శ్రీ నండూరి రామమోహనరావు.



శుభాకాంక్షలతో...
గుంటూరు కళా పరిషత్, గుంటూరు.

## శ్రీమతి రావు బాలసరస్వతీదేవి



(1999- గుంటూరు)

లలిత సంగీత సామ్రాజ్ఞిగా రావు బాలసరస్వతీదేవి ప్రసిద్ధి పొందారు. ఆకాశవాణి లలిత సంగీత కార్యక్రమాలలో ఆమె కంఠం తెలుగువారికి సుపరిచితం. సినిమాలలో నేపథ్య గాయనిగా ఆమె తెలుగువారికి ఎంతో ప్రీతిపాత్రురాలు. స్వరరాగ సుధారసం ఒలికించే, తీయదనం పలికించే శారీరం శ్రీమతి బాలసరస్వతీదేవి. ఆరోయేట ప్రారంభమైన ఆమె గాత్ర మాధుర్యం అరవయ్యో ఏట కూడా తగ్గలేదు. నిత్య నూతన మాధుర్యం నిలుపుకుంటూనే ఉంది. మొత్తం భారతదేశంలోనే ఆమెలాగ మధురంగా, నాజూకుగా, నాద సౌందర్య పేశలంగా పాడగలవారు మరిముగ్గురు, మహా అయితే నలుగురు మాత్రమే లెక్కలోకి వస్తారనడంలో అతిశయోక్తి లేదు. విద్యకు వన్నె పెట్టే వినయం, సంస్కారం, సంస్కృతి, ఆధ్యాత్మిక జిజ్ఞాస, భక్తి, భావసంశుద్ధి, ఆమె వ్యక్తిత్వానికి వెలలేని ఆభరణాలు. లలిత సంగీతంలో కచేరీలు చేయడం తెలుగునాట ఆమె ప్రారంభించిన కొత్త ఒరవడి, సంగీత సంప్రదాయం. అర్ధశతాబ్ది కాలం శ్రీమతి రావు బాలసరస్వతీదేవి తన మధుర కంఠంతో తెలుగువారిని అలరించింది. ఇతర భాషలలో కూడా ఆమె తీయని రాగాలాపన చేయగల సమర్థురాలు. తెలుగునాట సంగీత రంగంలో అత్యంత ప్రతిభావంతురాలైన మహిళ శ్రీమతి రావు బాలసరస్వతీదేవి.

## శ్రీ తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి



(2000- నెల్లూరు)

ఆధునిక తెలుగు కవితాప్రియులు 'ఫిడేలు రాగాల డజన్', 'పఠాభి పన్‌చాంగమ్' పేర్లు తప్పక విని ఉంటారు. ఈయనకున్న శబ్దశక్తి గొప్పది. ప్రతి అక్షరంలోనూ స్వారస్యపు పన్‌చాంగం విప్పగల ప్రతిభావంతుడు 'పఠాభి'. గతానుగతికమైన తెలుగు కవితా సౌందర్య రస పిపాసకు మొహం మొత్తి వెటకారించడంలో ఆధునిక తెలుగు కవులలో పఠాభిని మించినవారు లేరు మరి. కవిత్వంలో నెల్లూరు నెరజాణతనం ఈయనకు అబ్బింది. తెలుగు నాట అది ఒక నుడికారం. రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో బీభత్సం, నిర్వేదం, ఆక్రోశం, నిరాశ, నిస్పృహలకు అపహాస్యపు 'టానిక్కు' గా ఉంటుంది. పఠాభి కవిత్వం, కొత్తదనం వల్ల నవప్రియులను వెంటనే ఆకర్షించింది. విమర్శకులను కలవరపెట్టింది. ప్రాచీన కవితాలంకార సామాగ్రికి పూర్తిగా ఉద్వాసన పలికింది. పరిహాస ధోరణిని పఠాభి తన కవితలో ప్రవేశపెట్టారు. చాలా తక్కువ రాసి, చాలా ఎక్కువ పేరు సముపార్జించుకున్నారు పఠాభి. కవితారంగాన్ని వదిలిపెట్టినా సాంస్కృతిక లలిత కళారంగాన్ని ఆయన ఏనాడూ విడిచి పెట్టలేదు. 'సంస్కార' వంటి ఉత్తమ చలన చిత్రాలు నిర్మించారు శ్రీ తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి.

## శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు



(2001- భీమవరం)

బయకారుడు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు సంగీత సాహిత్యాల రెండింటా అసమాన ప్రజ్ఞాశాలి. బాల సాహిత్య నిర్మాతలలో అగ్రేసరుడు. ఆకాశవాణి కార్యక్రమాలకు వినూత్న ప్రయోగాలు అనుసంధానించినవాడు. ఆయన రచించిన 'ఆంధ్ర వాగ్గేయకార చరిత్రం' ఇరవయ్యో శతాబ్దం తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాలలో ఒకటి. చరిత్ర పూర్వకాలం నుంచి అత్యంతాధునిక కాలం వరకు సంగీత విజ్ఞాన సర్వస్వంగా దానినాయన తీర్చిదిద్దాడు. ఆధునిక కవిత్వంలో గేయానికి ప్రక్రియా గౌరవం చేకూర్చిన వాడు. సంగీత రూపక నిర్మాతలలో అగ్రగణ్యుడు, పండితుడు, కవి. అద్భుతమైన గద్య పద్య శైలి రజనీకాంతరావుది. వేంకట పార్వతీశ్వరకవుల వారసత్వ ప్రతిభను లోకానికి చాటినవాడు. తండ్రికి తగ్గ తనయుడనిపించుకున్నవాడు. సంగీత ప్రజ్ఞలో సాధికారమైన ప్రత్యేకతను సాధించిన 'రజని' అభిమానులందరికీ ఆహ్లాదకరుడు. రజని రచించిన బాలగీతాలు కదురమ్యాలు. అత్యంత ప్రాచుర్యాలు. 'రజని' రచించిన 'విజయోస్తుతే నారీ' అనే సంగీత రూపకం రంగస్థలంపై ఎంతో విజయం సాధించింది. మనువు నుంచి నేటివరకు మహిళ జీవితాన్ని చిత్రించిన చక్కని సంగీత రూపకం అది. లలిత సంగీతాన్ని తెలుగునాట ఇంటింటా వినిపించడం, సంస్కృత రూపకాలను ఆకాశవాణి ద్వారా ప్రసారం చేయడం రజని శేముషికి నిదర్శనాలు. రామాయణ, భారతాలు మళ్లీ తెలుగువారికి వినిపించి మురిపించిన ఖ్యాతి కూడా ఆయనదే.



## శ్రీ పి.వి.నరసింహారావు

(2002 – హైదరాబాద్)

భారతదేశంలోనే కాదు, బహుశః ఏదేశంలోనైనా వర్తమాన కాలంలో శ్రీ పి.వి.నరసింహారావు వలె సుదీర్ఘకాల ప్రజాస్వామిక ప్రజాసేవ కర్తవ్య దీక్షానిరతుడైన మరొక వ్యక్తి కనిపించరు. ఆయన ప్రజ్ఞావంతులు, బహుభాషా విద్వాంసులు, సాహిత్యవేత్త, మేధావి, నిరంతరాధ్యయనశీలి, నిస్వార్థ ప్రజాసేవకుడు. పూర్వపు హైద్రాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనకు నిరసనగా ధ్వజమెత్తి, విముక్తి పోరాటంలో వీరు నిర్వహించిన పాత్ర విస్మరించలేనిది. వందేమాతరం ఉద్యమంలో ప్రముఖులుగా రాజకీయ జీవితం ప్రారంభించిన పి.వి. ఆంధ్రదేశంలోనూ, కేంద్రంలోనూ అనేక కీలకమంత్రిత్వ శాఖలను అనితరసాధ్య ప్రతిభా పాటవంతో నిర్వహించారు. సంస్కరణలకు మార్గదర్శకులయ్యారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలకు దిశా నిర్దేశం చేశారు. ఆధునిక భారత రాజనీతిజ్ఞులలో బహుభాషా విశారదులు, సాహిత్యవేత్త. వీరితో పోల్చదగినవారు మరొకరు లేరు. విశ్వనాథ వారి 'వేయిపడగలు'ను సమస్త భారతీయ భాషల వారికి 'సహస్రఫణ్' గా వీరు పరిచయం చేశారు. 'ఇన్‌సైడర్' పేరుతో వీరు రచించిన నవలాకృతి స్వీయచరిత్ర ఆధునిక భారత రాజకీయాలకు అద్దం పట్టింది. అతి సాధారణ కుటుంబంలో జన్మించిన శ్రీ పి.వి.నరసింహారావు భారతదేశ ప్రధాని కాగలిగారు. తెలుగు వారందరికీ అది గర్వకారణం. రాజకీయ చైతన్య విస్ఫోటనాలకు ఏనాడూ చెక్కుచెదరని స్థితప్రజ్ఞుడాయన.



## ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి

(2003 – విజయనగరం)

రెండు వేల పుటల సాహిత్య చరిత్ర, ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి సాహితీ విమర్శన ప్రతిభకు నిదర్శనం. ఇంత విపులంగా, అర్థవంతంగా, ప్రామాణికంగా తెలుగు సాహిత్య చరిత్ర ఇంతవరకు వెలువడలేదు. వీరు తెలుగు సాహిత్య విమర్శకొక పరిణతినీ, ఉపజ్ఞనూ, ప్రక్రియా గౌరవాన్నీ సంతరింపజేశారు. కథలు, ఖండ కావ్యాలు కూర్చారు. నాటికలు రాశారు. నవలా ప్రక్రియలోనూ తమ స్థానం నిరూపించుకున్నారు. చరిత్రను శోధించారు. శాసనాలు సాధించారు. భారతీయ సంస్కృతి బోధించారు. వేద సంస్కృతిని అర్థం చేసుకున్నారు. వేమన సంస్కృతిని హృద్యం చేసుకున్నారు. యోగం, సాంఖ్యం, పశుపతి మతం ఏమిటో తెలుసుకున్నారు. శైవాగమాలను శిరసావహించారు. శ్రీనాథుణ్ణి విపులీకరించారు. శ్రీనాథుణ్ణి గురించి వీరు చేసినంత కృషి తెలుగునాట ఇంకెవ్వరూ చేయలేదు. ఆదికవి నన్నయ్య భట్టారకుడి నుంచీ ఆధునిక వైయ్యాకరణి చిన్నయసూరి వరకు పరశ్శతంగా తెలుగు కవుల ఆత్మీయతను ఆవిష్కరించిన అసమాన, అనుపమాన సాహిత్యవేత్తలు, సాహితీ విమర్శకులు వీరు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి మొట్టమొదటి డి.లిట్. పొందిన ప్రతిభామూర్తి వీరు.



## శ్రీ కాకర్ల సుబ్బారావు

(2004 – తెనాలి)

ఆధునిక విజ్ఞాన రంగంలో (రేడియాలజీ) భారతదేశంలో అత్యంత ప్రముఖులైన శ్రీ కాకర్ల సుబ్బారావు అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందారు. మనదేశంలో వైద్య నైపుణ్య చికిత్సా అధ్యయన సంస్థలెన్నిటికో వారు మార్గదర్శనం చేశారు. ఇండియన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీ అండ్ ఇమేజింగ్‌కు (ఉన్నత వైద్య విజ్ఞాన అధ్యయన పరిశోధన సంస్థ) వారు 5 సంవత్సరాలు అధ్యక్షులుగా ఉన్నారు. సుమారు 18 సంవత్సరాలు అమెరికాలో ప్రతిష్ఠాత్మకమైన వైద్యసంస్థలో వారు బోధించారు. కొంతకాలం ఉన్నత విద్యనభ్యసించారు. కొంతకాలం చికిత్సించారు. ఒక అర్ధ శతాబ్ది వైద్య విజ్ఞాన అధ్యయన, అధ్యాపనలలో 400 పరిశోధన పత్రాలు సమర్పించటమే వారి నిరంతర వృత్తి నైపుణ్య ప్రతిభా సముపార్జన శక్తిని, రక్తిని వెల్లడిస్తుంది. జాతీయ అంతర్జాతీయ వేదికలపైనా, సదస్సులలోనూ వారి వైద్య విజ్ఞానాన్ని, అనుభవాల్ని ప్రచోదనం చేశారు. సుమారు 250 పత్రాలు వివిధ జర్నల్స్‌లో ప్రకటించారు. భారతదేశంలో ఆధునిక వైద్య నిదాన, చికిత్సా సంస్థలలో నిమ్స్‌కు విశిష్ట స్థానాన్ని సంపాదించి పెట్టారు. నిమ్స్ డైరెక్టర్‌గా ఎటువంటి వేతనమూ, ప్రతిఫలమూ ఆశించకపోవడమే వారి ఉదార వ్యక్తిత్వానికీ, మానవతా సేవా దృక్పథానికీ తార్కాణం.



శుభాకాంక్షలతో...
మెస్సర్స్. భగవాన్ కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు అంబటి వెంకటేశ్వరరావు

## శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజు



(2005– కాకినాడ)

'ఖద్దరు తప్ప కట్టను – పెట్టను' అనే స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి నినాదానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్న పరమ గాంధేయవాది శ్రీ రాజుగారు. తండ్రి బాపిరాజుగారు అందించిన పద్దెనిమిది వందల ఎకరాల భూమినంతటినీ దళితులకూ, విద్యాలయాలకూ, ధార్మిక సంస్థలకూ ఉదారంగా, నిస్వార్థంగా పంచిపెట్టిన మహాదాత శ్రీ మూర్తిరాజుగారు. ఆడపిల్ల చదువుకుంటే అందరూ చదువుకున్నట్టే అనే అవగాహనకు ఆద్యులు వీరు. సంస్కృతభాషా సాహిత్యాలను నేర్చుకుంటేనే ఆలోచనల్లోనూ, ఆచారాల్లోనూ భారతీయత ఉట్టిపడుతుందనే భావనతో ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా సంస్కృత పాఠశాలలు స్థాపించి నిర్వహించారు. అరవై ఎనిమిదికి పైగా విద్యాసంస్థలను స్థాపించి, నిర్వహించి స్థిరచరాస్తులతో సహా ప్రభుత్వపరం చేసిన త్యాగశీలి. రాష్ట్రమంత్రి మండలిలో విద్యాశాఖ, దేవాదాయశాఖల మంత్రిగా చిరకాలం సేవలందించిన మచ్చలేని మంత్రి అనిపించుకున్నారు. అసమానతలు, అక్రమాలు, అవినీతి, అశాంతిలేని ఆదర్శ సమాజంకోసం ఆశగా ఎదురుచూస్తూ సమాజసేవ చేస్తున్న చైతన్యమూర్తి శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాదమూర్తిరాజు.

## శ్రీ బిరుదురాజు రామరాజు



(2006– నిజామాబాద్)

శ్రీ బిరుదురాజు రామరాజుగారు తమ పేరులో రెండు రాజరికాలున్నా ఇప్పుడిది ఆధునిక కాలం కాబట్టి రాజ్యాలేమీ పరిపాలించలేదు. భాష స్థితిగతులు మారిపోయాయి కాబట్టి మహాభాష్యం కూడా పాఠం చెప్పి ఉండరు. అయినా వారికి చక్కగా ఒక రాజ్యాన్ని అనుశాసించినంత పలుకుబడి ఉంది. ప్రతిష్ఠ ఉంది. అదేమంటే జానపద విజ్ఞాన సామ్రాజ్య ధౌరేయత్వం. జానపద వాఙ్మయం అనగానే స్త్రీల పాటలు, పామరుల గ్రామ్య పదాలు, అనక్షరుల సుద్దులు కాదని ఆయన తేల్చి చెప్పారు. పండితుల ప్రతిభ వర్షర్తువైతే జానపదుల సృజనాత్మకత అక్షరసిద్ధి శరదృతువు కాదా అన్నారు. అవునని నిరూపించారు. సాహిత్యలోకానికి కనువిప్పు కలిగించారు. మహాపరిశోధకులకు కలరూపు రూపించారు. ఆయన మితభాషి, హితభాషి, తనవారనుకున్న వారి పట్ల స్మితభాషి, భారతీయ పురా సంస్కృతి పట్ల, వేదోపనిషద తత్త్వచింతన పట్ల, సనాతనమైన హిందూ సంస్కృతి పట్ల విశ్వాసం కలవారు. ఋషి సంప్రదాయం, వేద సంస్కృతి 'ఊర్ధ్వమూల మధశ్శాఖా అశ్వత్థం ప్రాహురవ్యయం' అని సర్వాత్మనా గాఢంగా నమ్మినవారు. ఈ శతాబ్ది ఇప్పటి సాహిత్య వ్రతులలో వీరిది విశిష్టమైన స్థానం. పరిశోధకులలో అగ్రగణ్యత, గౌరవ సమ్మాన్యత వీరికున్నాయి. ఒక వ్యక్తిగా, ఒక సంస్థగా, వ్యవస్థాగతమైన కృషి విషయికంగా వీరికి సముచితమైన గుర్తింపు ఉంది. జాతీయాచార్యులుగా శ్రీ రామరాజు తెలుగువారికి గొప్ప పరిగణన తెచ్చారు. ఈ గౌరవం పొందిన తెలుగువారిలో వీరే మొదటివారు.

## శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి



(2007 – చీరాల)

జంతూనాం నరజన్మ దుర్లభమతః పుంస్త్వం తతో విప్రతా
తస్మాత్ వైదిక ధర్మమార్గ పరతా విద్వత్త్వ మస్మాత్ పరం
ఆత్మానాత్మ వివేచనా స్వనుభవో బ్రహ్మాత్మనా సంస్థితిః
ముక్తిర్నో శతకోటి జన్మసుకృతైః పుణ్యైర్వినా లభ్యతే

అని వివేకచూడామణిలో శంకరాచార్యస్వామివారు చెప్పిన విశిష్టమైన పురస్కారాలు అన్నింటినీ పుణ్యసంపదతో అందుకొన్న పూర్ణపురుషులు శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి. రాగద్వేషాలకు అతీతంగా నటనను తపస్సుగా, దేవతార్చనగా, అందినది ఏదైనా అమ్మ ప్రసాదంగా, పాంచభౌతికమైన నాలుగు దశలనూ, నాలుగు ఆశ్రమాలనూ నిండుగా పండించుకుంటున్న ధూళిపాళవారి జీవితావలోకనం ఇహపరాల వారధి. శ్రీ ధూళిపాళ బహుముఖ ప్రజ్ఞాఖనులు, రంగస్థల, చలనచిత్ర నటధురీణులు, నవరస నటనా విలాస, విన్యాస, విభ్రమ్మూర్తులు, ఆధ్యాత్మిక నిత్యానంద విలసన్మూర్తులు. ఒకప్పుడు వైవిధ్య భరిత పాత్రలను పండించడంలో దిట్ట. ఇప్పుడు ఆధ్యాత్మికతను నిలువెల్ల నింపుకొని పండిపోయిన దిట్ట.

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. సాయి శిరి కన్స్ట్రక్షన్స్, గుంటూరు – చెన్నంశెట్టి వెంకటశివయ్య

## శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు

(2008 – ఏలూరు)



సంస్కృత వ్యాకరణ – అలంకార – వేదాంత శాస్త్రాలలో ప్రపంచ ప్రఖ్యాత గడించిన పండితులు, మహామహోపాధ్యాయ బిరుదాంకితులు ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు రెండు సార్లు అందుకున్నారు. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా సంస్కృత పండిత సత్కారం పొందారు. రాష్ట్రప్రభుత్వం, తెలుగు విశ్వవిద్యాలయం, ఇంకా అనేక సాహితీ సంస్థలు అందించే పురస్కారాలు పొందిన వీరిని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 'విశ్వభారతి' పురస్కారంతో, మధ్యప్రదేశ్ ప్రభుత్వం 'కాళిదాస సమ్మానం' తో, బిర్లా ఫౌండేషన్ 'వాచస్పతి' పురస్కారంతో గౌరవించారు. సంస్కృతం, తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో వీరు ఇంతవరకు నూటపాతిక గ్రంథాలను పైగా ప్రచురించారు. వాల్మీకి రామాయణానికి వీరి తెలుగు వ్యాఖ్యానం బహుళ ప్రచారం పొందింది. అలంకార శాస్త్ర గ్రంథాలకు, సంస్కృత కావ్యాలకు ఎన్నింటికో వీరు తెలుగు వ్యాఖ్యానాలు రచించారు. టాగోర్ గీతాంజలి సంస్కృతంలోకి అనువదించి జవహర్‌లాల్ నెహ్రూకి అంకితం చేశారు. కౌండిన్య స్మృతి పేరుతో ఆధునిక ధర్మశాస్త్రాన్ని రచించారు. అలంకార శాస్త్రానికి జగన్నాథ పండిత రాయల సేవ – అనేది వీరి పిహెచ్.డి. పరిశోధన గ్రంథం. ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖాధిపతిగా పదవీవిరమణ చేసి ఎనభై సంవత్సరాల పెద్ద వయస్సులో సైతం అవిశ్రాంతంగా సాహితీ కృషి సాగించి, 'సురభారతి' సంస్థను నడుపుతూ యువతరానికి దీప్తిదాయకంగా నిలిచిన ప్రతిభామూర్తి శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు.

## శ్రీ కేతు విశ్వనాథరెడ్డి

(2009– కడప)



విద్యార్థి దశ నుండే తెలుగు భాషా సాహిత్యాలను అధ్యయనం చేస్తున్న శ్రీ కేతు విశ్వనాథరెడ్డి విశ్వవిద్యాలయ ఆచార్యులుగా పనిచేసి దూరవిద్యారంగంలో తెలుగు భాషకు అనుగుణమైన కొత్త జాడల్ని రూపొందించారు. కడప జిల్లా ఊరిపేర్లను సాంఘిక భాషా శాస్త్రానుగుణంగా పరిశీలించటమే కాక పలు నిఘంటు నిర్మాణాలలో కూడా పాలుపంచుకున్నారు. తొలిదినాల్లో కడపజిల్లా ప్రాంత నేపథ్యాన్ని కథావస్తువుగా తీసుకొన్నప్పటికీ తన ఎదుగుదల క్రమంలో విశ్వమానవుడు నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామాజిక సంక్లిష్టతలను ఆకళింపు చేసుకుంటూ తన కథలకు నిండుతనాన్ని తీసుకొస్తున్నారు. కథకుడిగానే కాక ప్రముఖ తెలుగు రచయిత కొడవటిగంటి కుటుంబరావుగారి సమగ్ర సాహిత్యానికీ, మరెన్నో ప్రముఖ గ్రంథాలకూ సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారు. శ్రీ కేతు విశ్వనాథరెడ్డి కథకుడు మాత్రమే కాదు – బహుముఖ ప్రజ్ఞావంతుడైన పాత్రికేయులు కూడా. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు భాషా, సాహిత్యాలకు నిష్కామకర్మగా, నిబద్ధతతో, ఋజుమార్గంలో మౌలికమూ, మార్గదర్శకమూ అయిన సాహిత్య సమర్చకులు శ్రీ కేతు విశ్వనాథరెడ్డి.

## శ్రీ దాశరథి రంగాచార్య

(2010 – హైదరాబాద్)



సాహిత్యాన్ని ప్రజాపరం చెయ్యాలన్న తపన ఉన్నవారు, ప్రాచీన సాహిత్యం ఏ వర్ణానికో, ఏ వర్గానికో పరిమితం కాకుండా సాధారణ విద్యావంతులైన తెలుగువాళ్ల కందుబాటులోకి తేవాలన్న ఆకాంక్ష ఉన్నవారు, పలుభాషా సాహిత్యాలతో తనకున్న సాహచర్యం, సానుకూలం దృష్ట్యా తెలుగు భాషలోని అందచందాలను ఇతర భాషలకూ, ఇతర భాషా సాహిత్య సౌరభాలను తెలుగుకూ సంతరించే కృషి చేసినవారు, ముఖ్యంగా సాధారణ ప్రజలకోసం సాహిత్యం అన్న దృష్టి ఉన్నవారు శ్రీ దాశరథి రంగాచార్య. వీరు నిజాం వ్యతిరేకపోరాటంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు. సంప్రదాయ సాహిత్యం – విద్యను అభ్యసించారు. తెలుగు సాహిత్యంలోని దాదాపు అన్ని ప్రక్రియలలోనూ రచనలు చేశారు. వేదాలను సరళమైన తెలుగు వచనంలోకి అనువదించారు. ఆరణ్యకాలూ, ఉపనిషత్తులను, భారత, భాగవత, రామాయణాలను తెలుగు వచన గ్రంథాలుగా రాశారు. బాలసాహిత్యంలోనూ పలు రచనలు చేశారు. తెలంగాణా సామాజిక జీవితం తన రచనల్లో ప్రతిబింబించారు. చక్కని వక్త. సంప్రదాయ సాహిత్యం పునాదిమీద నిలబడ్డ అభ్యుదయ సాహిత్య ప్రవర్తకులు. వ్యక్తిగతంగా నిగర్వి, సాహితీ ధిషణాహంభావి. తన 80 ఏళ్ల జీవనయానంలో తొలి దశలో చేయెత్తి విప్లవవాదంతోనూ, మలిదశలో వేదనినాదంతోనూ, సుమారు 60 ఏళ్లుగా సాహితీ ప్రస్థానం కొనసాగిస్తున్నారు. వీరి సాహిత్య కృషి మీదా, రచనల మీదా పలు విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు జరిగాయి. వీరి సాహిత్య కృషిని సమాదరిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రాచీన, అర్వాచీన సాహిత్యాల వారధి, భవిష్యత్ సాహితీ మూర్తులకు ఆదర్శమూర్తి డా. దాశరథి రంగాచార్య.



శుభాకాంక్షలతో...
యూనివర్సల్ బిల్డర్స్, – గూడూరు దివాకర్



## శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి

(2011 – బాపట్ల)

సాధారణ స్త్రీల మనోభావాలను అద్దం పట్టే కథలు వ్రాసిన శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి ఐదు దశాబ్దాలుగా తెలుగు సాహిత్యరంగంలో చేస్తున్న కృషి బహుముఖీనం. పిల్లల కోసం సాహిత్యాన్ని ప్రచురించడం దగ్గర నుండి జిడ్డు కృష్ణమూర్తి తాత్త్విక భావాలను తెలుగు వారికి పరిచయం చేయడం వరకు వీరు నిర్వహించిన పాత్ర వైవిధ్యభరితం. జీవిత చరిత్ర, యాత్రాచరిత్రల రచనలు, 'వరద స్మృతి' సంపాదకత్వం వంటివి ఛాయాదేవి గారి ప్రతిభను పట్టిస్తాయి. సమకాలీన తెలుగు సాహిత్యంపై వీరు వ్రాసిన వ్యాసాలు, సాహిత్య విమర్శ రంగానికి గొప్ప చేర్పు. నిత్యజీవితంలోని అనేకానేక సమస్యలపై, సందర్భాలపై వ్యాఖ్యానిస్తూ ఛాయాదేవి గారు నిర్వహించిన 'కాలమ్' రచనలు అనేకం. తెలుగు సాహిత్య రంగంలో 'తనమార్గం'లో రచనలు సాగిస్తున్న రచయిత్రి శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి.



## శ్రీ గొల్లపూడి మారుతిరావు

(2012 – శ్రీకాకుళం)

కథ, నవల, నాటకం, సినిమా, పత్రిక, రేడియో... ఇలా ప్రక్రియ ఏదైనా సరే..... తనదైన ముద్రను ఆవిష్కరిస్తూ అద్భుతమైన రచనలు చేసిన ధీశాలి శ్రీ గొల్లపూడి మారుతిరావు గారు. నాటక రచయితగా తెలుగు రంగస్థల చరిత్రలో తన పేజీలను భద్రపరుచుకున్న సృజనశీలి. సినీరచయితగా, నటుడిగా చలనచిత్ర చరిత్రలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ప్రజ్ఞాశాలి. పాత్రికేయునిగా జీవితకాలం గుర్తుండిపోయే "జీవనకాలమ్ " రాసిన జీనియస్. ఐదు దశాబ్దాలకు పైబడి తెలుగునాట విరామమెరుగక వీస్తున్న సాహితీమారుతం శ్రీ మారుతిరావు.



## శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య

(2013 – అనంతపురం)

నేటి తెలుగు కథకుల్లో ప్రముఖుడైన శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య గతయాభై సంవత్సరాలుగా నిర్విరామంగా, నిరంతరాయంగా కథారచన సాగిస్తున్నారు. మానవ సంబంధాల వైచిత్రిని కరుణ రసాత్మకంగా, కళాత్మకంగా, అనితర సాధ్యమైన రీతిలో కథలుగా మలిచిన మహా రచయిత. కథానికా ప్రక్రియకు తెలుగుతనాన్ని అద్దిన దేశికుడు. నినాదాలను, నిర్దేశాలను అధిగమించి తన అంతఃకరణే సాక్షిగా కథలల్లిన విశిష్ట రచయిత. మధ్యతరగతి, అధోజగతి జీవితాలే కథావస్తువులుగా చేసుకుని, సమకాలీన సమాజపు అన్ని పార్శ్వాలను అత్యంత వాస్తవికంగా చిత్రిస్తూ, మానవీయ దృక్కోణంతో విశ్లేషిస్తూ కథలు రాసిన శ్రీ సుబ్బరామయ్యకి తెలుగుకథా జగత్తులో ఒక ప్రత్యేకస్థానం ఉంది. 1938లో జన్మించి, జీవితమంతా సాహిత్య సాధనలో గడుపుతున్న కర్మయోగి శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారు.



## శ్రీ కొలకలూరి ఇనాక్

(2014 – పొన్నూరు)

గుంటూరు జిల్లా వేజెండ్ల గ్రామంలో 1939లో సామాన్య దళిత కుటుంబంలో జన్మించి, స్వయంకృషితో విశ్వవిద్యాలయ వైస్–ఛాన్సలర్ స్థాయి కెదిగిన ప్రతిభా సమన్వితులు శ్రీ కొలకలూరి ఇనాక్. కథా రచయితగా, నవలాకారుడుగా, నాటకకర్తగా, కవిగా, విమర్శకుడిగా, విద్యా వేత్తగా తెలుగు సాహితీలోకంలో కొలకలూరి ఇనాక్ గారిది ఒక సమున్నతస్థానం. ఆధునిక సాహిత్య ప్రక్రియలన్నింటినీ తన బహుముఖీన ప్రతిభాస్ఫూర్తితో ప్రభావితం చేసి, మానవతా వాదానికి కొనసాగింపుగా దళిత సాహిత్యోద్యమాన్ని సుసంపన్నం చేసిన వైతాళికులు శ్రీ ఇనాక్. అధ్యాపకునిగా, ఆచార్యునిగా, ఉప కులపతిగా నాలుగు దశాబ్దాలకు మించిన విద్యాసేవ, అనేక కథలు, నవలలు, కవితలు, నాటకాలు, నాటికా సంపుటాలు మరియు లెక్కకు మించిన విమర్శనా వ్యాసరచనలతో జీవితాన్ని సాహిత్య సాధనలోనే గడుపుతున్న అవిశ్రాంత సాహితీమూర్తి శ్రీ ఇనాక్.

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. వి.యస్.కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు – వింజనంపాటి సుబ్రహ్మణ్యం

## శ్రీ రావి కొండలరావు



(2015 – అనకాపల్లి)

తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో 1931లో జన్మించిన రావికొండలరావు గారు తెలుగుతనం మూర్తీభవించిన నాటకరచయితగా, నటునిగా సుదీర్ఘకాలం శిఖర సమానంగా వెలుగొందుతున్న ప్రజ్ఞామూర్తి. పాత్రికేయునిగా, సహసంపాదకునిగా, సినీ, నవలా, కథా రచయితగా వీరికి గల బహుముఖీన ప్రతిభ అసామాన్యం. ఆరోగ్యకరమైన హాస్యం, సభ్యతాయుతమైన సంస్కారం తొణికిసలాడే వ్యంగాత్మక నాటక స్రష్ట రావికొండలరావు. అలనాటి ఆనందవాణి పత్రికతో ప్రారంభమై పిల్లల ప్రసిద్ధ మాసపత్రిక 'చందమామ', స్త్రీల మాసపత్రిక 'వనిత', సినీ పక్షపత్రిక 'విజయచిత్ర' పత్రికల సంపాదకునిగా వారి పాత్రికేయ జీవితం సుసంపన్నమైనది. కథారచయితగా 'పెళ్ళిపుస్తకం' చిత్రకథకు, నవలారచయితగా 'బ్లాక్ & వైట్' సినీ విశేష నవలకు లభించిన స్వర్ణనందులు వీరి ప్రతిభకు నిదర్శనాలు. ఏడు దశాబ్దాలుగా నాటక రచయితగా, రంగస్థల సినీ నటునిగా అవిశ్రాంత జీవనం సాగిస్తున్నారు శ్రీ రావికొండలరావు.

## శ్రీమతి ఓల్గా



(2016 – చిలకలూరిపేట)

తెలుగు సాహిత్యంలో "ఓల్గా" గా ప్రఖ్యాతి చెందిన శ్రీమతి పోపూరి లలిత కుమారి 1950లో గుంటూరు జిల్లా, యడ్లపాడు గ్రామంలో జన్మించారు. ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు గుంటూరులో పూర్తి చేశారు. తెనాలిలో కళాశాల ఉపన్యాసకురాలిగా వృత్తి జీవితం ప్రారంభించి సాహితీవేత్తగా, ఉద్యమకారిణిగా రూపుదాల్చిన శ్రీమతి ఓల్గా, తెలుగు సాహిత్య, రాజకీయోద్యమాలలో స్త్రీవాదానికి బలమైన గళంగా వికసించారు. కథకురాలిగా, నవలా రచయిత్రిగా, సాహితీ విమర్శకురాలిగా, అనువాదకురాలిగా, సంపాదకురాలిగా విభిన్న సాహితీ ప్రక్రియలలో ప్రతిభావైశిష్ట్యంతో రచనలు చేస్తూ తన జీవితాన్ని మహిళా జాగృతికి అంకితం చేస్తున్న సాహితీమూర్తి. స్త్రీ దృక్పథాన్ని కేవలం సాహిత్య సృజనలోనే కాకుండా ఉద్యమ నిర్మాణ కార్యాచరణలలో కూడా వీరి కృషి అనన్య సామాన్యం.

## శ్రీ ఎమ్.వి.ఆర్. శాస్త్రి



(2017– పాయకరావుపేట)

శ్రీ ఎమ్.వి.ఆర్. శాస్త్రిగారిది 40 ఏళ్ళకు పైబడిన పాత్రికేయ జీవితం. అందులో 22 ఏళ్ళుగా ఒక దినపత్రిక సంపాదకునిగా తీరికలేని వృత్తిలో ఉంటూ కూడా, రచయితగా అనేక విలువైన రచనలను జాతికి అందించిన విశేష ప్రతిభాశాలి శాస్త్రిగారు. కాలమిస్టుగా, చారిత్రక వాస్తవాల వాఖ్యాతగా, సమకాలిన ప్రపంచ చరిత్ర విశ్లేషకునిగా, పలు ఆలోచనాత్మక రచనలను సమాజానికి వీరు అందిస్తూనే ఉన్నారు. ప్రతి రచనలోనూ ఒక కొత్త కోణాన్ని ఆవిష్కరించడం, వక్రీకరించబడ్డ చరిత్రను సరిచేసి అసలు చరిత్రను తెలియజేస్తూ రచనలు సాగించడం వీరి ప్రత్యేకత. మన సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని కోరుకుంటూ, జాతి ఆత్మగౌరవం ప్రబోధించే రచనలలో సమాజ హితాన్నీ, క్షేమాన్నీ కోరుకునే శ్రీ శాస్త్రిగారి రచనావరివస్య అనన్య సామాన్యం.



శుభాకాంక్షలతో...
మెస్సర్స్. శ్రీ లక్ష్మీనరసింహా కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు – చదలవాడ ప్రసన్న కుమార్

# విశిష్ట సాహితీమూర్తులు

అజో-విభొ-కందాళం ఫౌండేషన్ ప్రతిభామూర్తి సత్కార కార్యక్రమాలతో పాటు, 2003వ సంవత్సరం నుంచి, సంస్కృత ఆంధ్ర భాషా సాహిత్యాలలోనూ, నాటకరంగంలోనూ కృషిచేసిన వారికి విశిష్ట సాహితీమూర్తి పురస్కారాలను అందిస్తున్నది. వరుసగా రాజమండ్రి, తెనాలి, కాకినాడ, నిజామాబాద్, ఏలూరు, కడప, వరంగల్, బాపట్ల, శ్రీకాకుళం, అనంతపురం, పొన్నూరు, అనకాపల్లి, చిలకలూరిపేట, పాయకరావుపేట పట్టణాలలో పురస్కార ఉత్సవాలను నిర్వహించింది. ఈ విశిష్ట సాహితీమూర్తి జీవిత కాల సాధన పురస్కారం పొందిన వరిష్ఠుల సంక్షిప్త పరిచయాలు ఇక్కడ పొందుపరుస్తున్నాము.



## శ్రీ మల్లంపల్లి శరభయ్యశర్మ

(2003 - రాజమండ్రి)

'ఏమయ్యా! నీవు నాతో ఉన్న సమయమంతా నేను కాళిదాసు, భవభూతి స్థాయి మహాకవిని అనుకుంటాను. నీతో కవితాగోష్ఠిలో నా శక్తి ఏమిటో నాకు విదితమవుతుంది. నీవు నీ దారిని పోగానే ఒట్టి మానుష్యం అనుభవిస్తాను' అని దేశం పట్టనంత మహాకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రీతిపూర్వకంగా ప్రశంసించిన సాహితీమూర్తి శ్రీ శరభయ్యశర్మ. 'సాహిత్య స్ఫురన్మాధురి' అని పరమశివుడే అన్నాడు. ఎప్పుడు? ఎక్కడ? ధూర్జటి 'కాళహస్తీశ్వర మాహాత్మ్యం'లో. అటువంటి సాహిత్య దార్శనికులు శ్రీ మల్లంపలి శరభయ్యశర్మ. వర్తమానకాలంలో శర్మగారంతటి పండితులు, సాహిత్యవేత్తలు. పూర్వ మహాకవి భావుక తాదాత్మ్య పరినిష్ఠితులు, సంస్కృతాంధ్ర ప్రాచీన, నవీన మహాకవితా సౌందర్య హృదయావిష్కారులు లేరనడం ప్రశంసోక్తి కాదు.



## శ్రీ బులుసు సూర్యప్రకాశశాస్త్రి

(2004 - తెనాలి)

ఋషులంటే స్వసుఖనిరభిలాషులు. వాళ్ళకు సొంతానికేం కావాలి? ఆత్మదర్శనం. లోకసుస్థితి కోసమే తపసైనా, ధ్యానమైనా, హోమమైనా, ఆశ్రమ నిర్వహణమైనా, శిష్యజన పాలనమైనా. అంతేకాని వాళ్ళకు భోగభాగ్యాలు, కీర్తి ప్రతిష్ఠలు అక్కరలేదు. ఆధునిక కాలాన అటువంటి ఋషి సత్తములు శ్రీ బులుసు సూర్యప్రకాశ శాస్త్రిగారు. 'సాధన గ్రంథ మండలి' ద్వారా శంకరగ్రంథ రత్నావళిని వెలువరించారు. 95 సంవత్సరాల వయస్సులో కూడా అంతకన్నా సగంలో సగం వయస్సువారు నిర్వహించలేని పని నిర్వహించారు. 'అనన్యాశ్చింతయంతోమామ్' వారి గురి, లక్ష్యమూ, ప్రవృత్తి, ప్రపత్తి. అరవై సంవత్సరాలుగా భారతీయ ఆధ్యాత్మిక దర్శనానికి, సంస్కృతికి వారు సేవ చేసారు.



## శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి

(2005 - కాకినాడ)

అసమర్థుల పుణ్యమా అని నవ్వులపాలైపోతున్న జ్యోతిర్వాస్తు రంగాలను పరిరక్షించడానికీ, వీటి శాస్త్రీయతను చాటిచెప్పడానికీ, జ్యోతిష విజ్ఞానకేంద్రం స్థాపించి జ్యోతిష విజ్ఞాన పత్రిక నడుపుతూ అశాస్త్రీయ ఆచారాలనూ సిద్ధాంతాలనూ ఖండిస్తూ, ఈ శాస్త్రాల శాస్త్రీయతను కాపాడిన విశిష్ట సాహితీమూర్తి శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి. జ్యోతిర్వాస్తు శాస్త్రాలలో ప్రాచ్య-పాశ్చాత్య రీతుల మేలు కలయికకు శ్రీ కృష్ణమూర్తి శాస్త్రి మార్గదర్శకులు. కలకత్తాలోని భారతీయ జ్యోతిర్విజ్ఞాన సంస్థకు వీరు అధ్యక్షులు. వాస్తుశాస్త్ర వివేకం (నాలుగు భాగాలు), బృహత్పరాశర హోరాశాస్త్రం (మూడు భాగాలు), జాతకాలంకారం, గృహవాస్తు దీపిక, దైవజ్ఞవల్లభం, పంచాంగభేద సమన్వయం, భావార్థ రత్నాకరం, శతయోగమంజరి వంటి ప్రామాణిక గ్రంథాలు రచించిన జ్యోతిష విజ్ఞాన భాస్కరులు, వాస్తు కళానిధి బిరుదాంకితులు.

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. సత్య కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు. పార్టనర్స్ : మద్దిరాల సాంబశివరావు, వోపూరి సత్యనారాయణ



## శ్రీ దోర్బల విశ్వనాథశర్మ

(2006 – నిజామాబాద్)

సంప్రదాయ వైదిక వాఙ్మయాన్ని పునః పరివ్యాప్తం చేసేందుకు ధర్మోద్వేగం నుండి ధర్మలతిక చిగురించి మౌనంగా కుసుమించి, సహస్ర దళాలుగా విప్పారి, ఆర్ష ప్రబోధ సుగంధాల్ని వెలార్చింది. అవే కావ్యాలై, వ్యాఖ్యలై, పురాణ ప్రవచనాలై, సాహిత్యోపన్యాసాలై, తాత్త్విక శిఖరోన్ముఖమైన ఊర్ధ్వ గంగా స్రవంతులైన ఉద్బోధలై బహుధా పరివ్యాప్తం చెందాయి. అట్టి పుంభావ సరస్వతీ రూపమే శ్రీ దోర్బల విశ్వనాథశర్మ. శర్మగారి శైలి అతి ప్రౌఢమూ, అతి సరళమూ కాక రెండింటి పోహళింపు. సాధారణంగా వ్యాఖ్యాతృ చిత్తవృత్తి గల పండితులు కవిత్వము వ్రాయలేరు. కారణం వ్యాఖ్యానము విస్తృతి నపేక్షిస్తే, కవిత్వము క్లుప్తత నపేక్షిస్తుంది. దీనికి శర్మగారు అపవాదం. శర్మగారు వ్రాసిన అనేక వేల సంస్కృత – తెలుగు పద్యాలు దీనికి నిదర్శనాలు. శివమహిమ్నస్తోత్ర, పరశమ్భు మహిమ్న స్తోత్రాలకు వ్యాఖ్యలు మాత్రమేగాక, వానిలోని శ్లోకాలకు వీరుచేసిన ఆంధ్ర పద్య రచనానువాదం విస్తృతి – క్లుప్తత అనే భిన్న ప్రవృత్తులలో ఏకకాలంలో చిత్తవృత్తిని ప్రవర్తిల్ల చేసింది. ఇది ఇంద్రియ నిగ్రహంతో మాత్రమే సాధ్యమయ్యేది. అది శుద్ధ సత్త్వగుణాతిశయము. అది ఆర్షోపజ్ఞ. నిత్యసాహితీ వ్యవసాయంలో పూర్తిగా మునిగి, గత అర్ధశతాబ్దిగా, అర్ధశతాధిక గ్రంథాల్ని వ్రాసి, వ్రాస్తూ ఇదే ఉపాసనగా, వ్రతంగా, ప్రతిజ్ఞగా వాఙ్మయ పూజలో తరిస్తున్నారు శ్రీ శర్మగారు.



## శ్రీ వడలి మందేశ్వరరావు

(2008 – ఏలూరు)

ఆధునికాంధ్ర సాహిత్య విమర్శ చైతన్యానికి చేయూతనిచ్చిన ఇంగ్లీషు భాషా సాహిత్యాచార్యులయిన తెలుగు విమర్శకులు ప్రసిద్ధులు దాదాపు పది పన్నెండు మంది ఉన్నారు. ఈ శతాబ్దంలో వారిలో శ్రీ వడలి మందేశ్వరరావు ఒకరు. ప్రాచీన సాహిత్యం, నవీనసాహిత్యం, ప్రాచ్యం, పాశ్చాత్యం ఆయన సమాన అధికారంతో వ్యాఖ్యానించగల అంశాలు. ఆయన సాహిత్య అధ్యయనం ఏ సాహిత్య విద్యార్థికి అయినా అభిలషణీయం. ఆంగ్ల భాషా సాహిత్యాలతో పోలిస్తే ఆంధ్రభాషా సాహిత్యాలు ఏ యుగంలోనూ ఏ శాఖలోనూ ఏమాత్రమూ తీసిపోవు అన్నది వీరి ప్రతిపాదన. తెలుగు సాహిత్యానికి ఆత్మగౌరవాన్ని ఇబ్బడిముబ్బడిగా పెంపొందించిన తెలుగు రచయితలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన ఉత్తమ విమర్శకులు వీరు. 'ఇది కల్పవృక్షం' అనే పేరుతో విశ్వనాథ సత్యనారాయణ గారి శ్రీమద్రామాయణ కల్పవృక్షాన్ని పాశ్చాత్య విమర్శ సూత్రాలతో మదింపు చేసి వీరు రచించిన గ్రంథం అనేక ముద్రణలు పొంది సాహితీ పరుల మెప్పు అందుకుంది.



## శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి

(2009 – కడప)

శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి పుట్టింది రాయదుర్గం – పెరిగింది, విద్యా బుద్ధులు నేర్చింది బళ్ళారిలో – శిష్యరికం చేసింది శ్రీ భాస్కరాచార్య రామచంద్రస్వామి వారి కనుసన్నలలో. శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, శ్రీ బళ్లారి రాఘవ లాంటి ప్రజ్ఞాధురీణుల స్ఫూర్తి ఆదర్శంగా ఎదిగి డిగ్రీలు – పదవులు పొంది – విద్యాధికారిగా, ఉత్తమ అధ్యాపకుడిగా వ్యక్తిత్వం పొందారు. ఏ సీమ కెళ్ళినా, ఏ సభ జరిపినా, ఏ పదవి నిర్వహించినా, వీరి దక్షత, సంకల్పం, నియమపాలన, క్రమశిక్షణ ఎందరికో ఆదర్శం. వీరి జీవనశైలి, మంచిగంధంలా పరిసరాలనేగాదు – కస్తూరిలా కలకాలం వీరి రూపం, గుణం, మాట, మంచితనం, మనస్సులను మనుషులను సమ్మోహితులను చేయడం అపురూపం. వీరి రచనలు, ఉపన్యాసాలు, సభా నిర్వహణలు ఒక ఎత్తయితే సి.పి.బ్రౌన్ గ్రంథాలయ స్థాపన, నిర్వహణ, సాహితీ భగీరథునిగా వీరికి కీర్తి ప్రతిష్ఠలు సంపాదించి పెట్టింది. కడపను సాహితీ – సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దిన వీరి అడుగుజాడలు యువ కళాకారులకు, సాహితీ కిశోరాలకు స్ఫూర్తినిచ్చాయి. వీరు విద్వద్వరేణ్యులే కాదు – ఎందరెందరికో కల్పవృక్ష చ్ఛాయలనందించిన మహిమాన్వితులు. హనుమచ్ఛాస్త్రి గారు ఆధునిక సాహితీ క్షేత్రంలో బ్రహ్మర్షులు, అలుపెరగని నిత్య సత్య కృషీవలులు. ఎందరికో ప్రత్యక్షంగానూ, మరెందరికో పరోక్షంగానూ వీరి మూర్తిత్వం నిత్యనూతన సుగంధం.



శుభాకాంక్షలతో...
మెస్సర్స్. యం. యం. ఇన్‌ఫ్రా, గుంటూరు గుంట హరిప్రసాద్



## శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్యులు

(2010 – వరంగల్లు)

"ప్రాచీన భారతీయ విద్యావ్యవస్థ మళ్లీ పునరుద్ధరించబడాలి; శాస్త్ర అధ్యయనం లోకంలో అనేక ముఖాలుగా పునరుద్దీపనం కావాలి; సంస్కృత వాఙ్మయమంతా సులభమైన రీతిలో ఈ సమకాలీన సమాజానికి అందాలి" అని తపన పడుతున్న తరం తగ్గుతున్న రోజులివి. వివిధ సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఇందుకోసం కొన్ని ప్రణాళికలను ఉద్యోగ ధర్మంగా చేసే పనిని తానే ఒక వ్యవస్థ అయి నిర్వహించిన వారు 'ఉభయ వేదాంత ప్రవర్తక' శ్రీమాన్ డా.న.చ.రఘునాథాచార్య స్వామి. తర్క, వ్యాకరణ, సాహిత్య, మీమాంసాది శాస్త్రాలను గురించి శ్రీభాష్య భగవద్విషయాది సంప్రదాయ రహస్యగ్రంథాలను గురించి లోతుగా అధ్యయనం చేసిన పండితులలో కనిష్ఠికాధిష్ఠితులు. శ్రీభాష్యం, భగవద్విషయాలను, ద్రావిడ భాషలోని సంప్రదాయ రహస్య గ్రంథాలను, ఉపనిషత్తులను, శ్రీమద్రామాయణ, మహాభారత, భాగవతాది గ్రంథాలలోని రహస్య తత్త్వాలను ఎందరో జిజ్ఞాసువులకు అందిస్తూనే ఉన్నారు. శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రముపై పరాశరభట్టరు రచించిన భగవద్గుణ దర్పణం అనే సంస్కృత భాష్యానికి అతి విస్తృతమైన ఆంధ్ర వ్యాఖ్యానాన్ని కొన్ని తరాలు నిలిచేలా, తలచేలా రచించి ప్రకటించారు. వారి మూర్తిమత్వం, మనీషల గురించి ఎంత చెప్పినా చెప్పవలసింది మిగిలిపోతూనే ఉంటుంది. ఇరవై సంవత్సరాల వయసులోనే సంస్కృత భాషాసేవ, విశిష్టాద్వైతసేవ చేయాలని దీక్షబూని ఆరు దశాబ్దాలు ఈ వ్రతాన్ని ఆచార్యుల వారు నిర్వహించారు.



## శ్రీ శలాక రఘునాథశర్మ

(2011 – బాపట్ల)

గురుకులక్లిష్టుడై సంప్రదాయబద్ధంగా సంస్క ృతాంధ్రాలను ఆపోశన పట్టిన అగస్త్యులు. పాణినీయ వ్యాకరణాన్ని తెలుగు వ్యాఖ్యానంతో అందించిన మాహేశ్వరులు. వ్యాస భారత గంగను యథాక్షరంగా తెలుగు పాఠకలోకానికి అందించిన భగీరథులు. వక్తలు, ధర్మశాస్త్రవేత్తలు, ఉత్తమాచార్యులు, అత్యుత్తమ పరిశోధకులు అయిన ఆచార్యులు శ్రీ శలాక రఘునాథశర్మ.



## శ్రీ ఉపాధ్యాయుల అప్పలనరసింహమూర్తి

(2012 – శ్రీకాకుళం)

కవిగా, విమర్శకులుగా, అనువాదకులుగా తెలుగునాట ప్రసిద్ధులైన ఉపాధ్యాయుల అప్పల నరసింహమూర్తిగారు సంస్కృతాంధ్ర భాషలలో విశేష ప్రతిభావంతులు, లోతైన పరిశోధకులు, ప్రామాణిక విమర్శకులు. తమ విమర్శన గ్రంథాల రచనతో పండితుల ప్రశంసలు అందుకున్నారు. మహాకవుల రచనలలోని సాధర్మ్య, వైధర్మ్యములను పరామర్శపూర్వకంగా నిరూపించి ప్రామాణిక పండితుల అభినందనలు అందుకున్నవారు.



## శ్రీ పెనుమూరు కేశవరెడ్డి

(2013 – అనంతపురం)

సరదా కోసమో, కాలక్షేపం కోసమో కాకుండా, మానవాభ్యుదయమే లక్ష్యంగా రచనావ్యాసంగం కొనసాగించిన సహృదయులు డాక్టర్ కేశవరెడ్డి. దళిత, పీడిత, జనపక్షపాతిగా, రాయలసీమ గ్రామీణ జీవిత సంఘర్షణే ఇతివృత్తంగా పాతికేళ్ళు రచనలు చేసి, ఆధునిక తెలుగు నవలకు నవ్యరీతిని నిర్దేశించి తెలుగు నవలను అంతర్జాతీయ స్థాయికి చేర్చిన అద్భుత ప్రయోగశీలి డాక్టర్ కేశవరెడ్డి. చరిత్ర చీకటి కోణాల్లోని విస్మృతుల జీవన వైవిధ్యాలని విశ్లేషించిన సత్యశోధకుడు. నవలికకు కావ్య గౌరవాన్ని చేకూర్చిన సాహిత్య రసవిద్యా శిల్పవేది. 1947లో జన్మించి వృత్తిరీత్యా మానవాళికి వైద్య సేవలు అందించి, ప్రవృత్తి పరంగా విశిష్ట రచనలు ఆవిష్కరించారు.

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. యస్.వి.ఆర్.రియల్టర్స్, గుంటూరు – సూర్యదేవర వెంకటేశ్వరరావు



## శ్రీ సింగమనేని నారాయణ

(2013 – అనంతపురం)

రైతు జీవిత చిత్రణమే ప్రధాన కథావస్తువుగా, రైతు పరిరక్షణే జీవిత పరమావధిగా, వంచనలకు గురైన సీమరైతు నిస్సహాయ ఘర్షణను పాఠకుల మనస్సులు విచలించేలా కథానికలను తీర్చిదిద్దిన సాహితీ కర్షకులు శ్రీ సింగమనేని. సాహిత్యానికి ప్రాంతీయతా ముద్ర అవసరమని నిరూపించి రాయలసీమలో సాహిత్య పునరుజ్జీవనానికి పాదులు వేశారు. ఎందరో రచయితలకు స్ఫూర్తిదాతలయ్యారు. ప్రతిభావంతులైన రచయితలు ఉద్భవించేలా రాయలసీమలో ఉత్తమ సాహిత్య వాతావరణాన్ని సంతరింపచేసిన స్ఫూర్తిదాత శ్రీ సింగమనేని నారాయణగారు.



## శ్రీ కందిమళ్ళ సాంబశివరావు

(2014 – పొన్నూరు)

గుంటూరు జిల్లా చిలకలూరిపేట వాస్తవ్యులైన శ్రీ కందిమళ్ళ సాంబశివరావు గారు వృత్తిరీత్యా కళాశాల అధ్యాపకుడు, ప్రవృత్తి నాటకం. వర్తమాన తెలుగు నాటకరంగంలో వీరి పాత్ర గణనీయం. నాటక రచయితగా, నటుడిగా తెలుగునాట ల బ్ధప్రతిష్టులు శ్రీ సాంబశివరావు గారు. భారతీయ నాటకరంగ చరిత్రలో నాటకరంగ పరిశోధనకు డి.లిట్. పొందిన తొలివ్యక్తి శ్రీ కందిమళ్ళ. విమర్శకునిగా, చరిత్రకారుడుగా, పరిషత్తుల నిర్వాహకుడుగా తెలుగు నాటక రంగ అభివృద్ధే ధ్యేయంగా వీరు చేస్తున్న కృషి ప్రశంసనీయం.



## శ్రీ స.వెం.రమేశ్

(2014 – పొన్నూరు)

విలక్షణ కథా రచయిత శ్రీ రమేశ్ గారు దొరయూరు (కంచిజిల్లా – తమిళనాడు) వాస్తవ్యులు. వీరి రచనలు దక్షిణదేశాంధ్ర మాండలికంతో నిండి, నిజమైన తెలుగుభాషకు ప్రతీకలుగా నిలిచాయి. 'ప్రళయకావేరి కథలు' రచయితగా, 'తొండనాడు కతలు', 'మొరసునాడు కతలు' సంకలన కర్తగా తెలుగు కథా పాఠకలోకంలో సుప్రసిద్ధులు. ఆదిమ తెలుగుజాతి దేశాంతరాలలో ఎక్కడెక్కడ నివసిస్తున్నారో తెలుసుకుని, అక్కడికే వెళ్ళి, పాఠశాలలు పెట్టి వారికి తెలుగు లిపితో సహా భాషను నేర్పుతున్న నిస్వార్థ తెలుగుభాషా ఉద్యమకారుడు శ్రీ సం.వెం.రమేష్.



## శ్రీ అట్టాడ అప్పల్నాయుడు

(2015 – అనకాపల్లి)

అట్టాడ కలం – అట్టడుగు జీవితాల యథార్థ గాథలకు అక్షరరూపం. సమాజంలోని దౌష్ట్యాన్నీ, దోపిడీనీ, కపటాన్నీ, అధికార అహంకారాన్నీ నిరసిస్తూ, నిలదీస్తూ, నిప్పులు కురిసే రచన వీరి సొంతం. 85 పైగా కథలూ, నాలుగు నవలలు, రేడియో నాటకాలు వ్యాసాలు రాసిన శ్రీ అట్టాడ అప్పల్నాయుడు అభ్యుదయ సమాజం కోరుకునే ప్రగతిశీల రచయిత.



## శ్రీ పెద్దింటి అశోక్ కుమార్

(2015 – అనకాపల్లి)

వర్తమాన తరంలో విశిష్ట కథా, నవలా రచయిత శ్రీ పెద్దింటి అశోక్ కుమార్. జీవన చలన సూత్రాలను ఆకళింపు చేసుకున్న కథకుడు. గుండెను తడిచేసేలాగానే కాదు మేధకు పదును పెట్టే విధంగా కూడా దశాబ్దం పైగా వీరు రచనలు సాగిస్తున్నారు. ఇప్పటివరకు 120 కథలు, 15 నవలలు వీరు రచించారు. పరభాషలలోకి అనువదించబడుతున్న కథలు, నవలలు ద్వారా తెలుగు సాహిత్య ఖ్యాతిని తేజోవంతం చేస్తున్న అత్యున్నత శ్రేణి రచయిత వీరు. అట్టడుగు వర్గాల జీవితాల ఆటుపోట్లను మూలాలతో సహా పరిణతితో, భక్తి శ్రద్ధలతో రాస్తున్నారు అశోక్ కుమార్.



శుభాకాంక్షలతో...
శ్రీ రవిచంద్ర ఇన్‌ఫ్రాటెక్, గుంటూరు – ఆలపాటి గోపాలకృష్ణ

## శ్రీ మహమ్మద్ ఖదీర్‌బాబు

(2016 – చిలకలూరిపేట)



తెలుగు కథా సాహిత్యంలో ఒక వినూత్న సంచలనం శ్రీ మహమ్మద్ ఖదీర్‌బాబు. దర్గామిట్ట కథలు, పోలేరమ్మబండ కథలు, పుప్పుజాన్ కథలు, న్యూబాంబే టైలర్స్, బియాండ్ కాఫీ, గెట్ పబ్లిష్డ్ కథా సంకలనాలు వీరికి మంచి గుర్తింపు తెచ్చాయి. తెలుగు ముస్లిముల జీవన నేపథ్యంలోని చీకటి వెలుగుల్ని ప్రతిభావంతంగా అక్షర బద్ధం చేసిన కథకుడు. తెలుగు కథా సాహిత్యంలో, ఇంతకుముందే పేరు పొందిన నూరు కథలను తీసుకుని, "నూరేళ్ళ తెలుగు కథ" పేరుతో పునః కథనం చేసిన ప్రయోగశీలి ఖదీర్‌బాబు.

## శ్రీమతి కె. విజయలక్ష్మి

(2016 – చిలకలూరిపేట)



దేశ వ్యాప్తంగా వేలాది ప్రదర్శనలలో వందలాది వైవిధ్య భరితమైన పాత్రల్ని పోషించిన నిరుపమాన నటీమణి శ్రీమతి కె. విజయలక్ష్మి. 45 సంవత్సరాల రంగస్థల నట జీవితం వీరిది. క్రమశిక్షణకు, పాత్రోచిత నటనకు, ప్రదర్శనా సమయంలో సమయోచిత ప్రజ్ఞకు ఉదాహరణగా నిలుస్తారు విజయలక్ష్మి, ఆమె నేటి తెలుగు నాటకరంగంలో ఉత్తమ నటనకు పర్యాయపదం.

## శ్రీమతి జగద్ధాత్రి

(2017 – పాయకరావుపేట)



విశాఖపట్నం వాస్తవ్యురాలైన శ్రీమతి జగద్ధాత్రి సమకాలీన తెలుగు కవిత్వంలో ఏ వాదాలకు లొంగని సరిక్రొత్త అభివ్యక్తి కలిగిన కవయిత్రి. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్లంలో ఎమ్.ఏ. డిగ్రీని అత్యుత్తమ శ్రేణిలో అందుకున్నారు. దేశ విదేశాల కవిత్వాన్ని తెలుగులో అనువదించిన ప్రతిభాశాలి. కథా సాహిత్యం, కవిత్వం, ఆంధ్రాంగ్లప్రసంగాలతో విశాల వర్తమాన సాహిత్య ముఖచిత్రంలో చోటు సంపాదించుకున్నారు. విశ్వమానవ కేంద్రంగా ప్రేమ, స్నేహానుభూతులను కవిత్వీకరించిన "సహచరణం" రచయిత్రి శ్రీమతి జగద్ధాత్రి.

## శ్రీ ఎల్. సత్యానంద్

(2017 – పాయకరావుపేట)



శ్రీ ఎల్ సత్యానంద్, నటునిగా, దర్శకునిగా, రచయితగా తెలుగు నాటకరంగంలో సుప్రసిద్ధులు. ప్రయోగాత్మక, ప్రయోజనాత్మక నాటకాలు, నాటికలు ఎన్నింటినో ప్రదర్శించి తెలుగు నాటక ప్రేక్షకుల ఆదరణ పొందారు. ఔత్సాహిక నాటకరంగ నటులకు, దర్శకులకు ఆదర్శంగా నిలిచారు. "అడవి దివిటీలు", "బొమ్మలాట" వంటి అద్భుత నాటక ప్రదర్శనలతో జాతీయ నాటకరంగంలో తెలుగు నాటక ఉనికిని తెలియజెప్పిన ప్రతిభాశీలి. ఆయన స్థాపించిన నటశిక్షణాలయం ద్వారా ఎందరో నటులను రంగస్థలానికి, చలనచిత్ర రంగానికి అందిస్తున్నారు.

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. కల్పన సుధ కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు జంగం సుధాకర్

# రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారం

తెలుగు నాటక రంగానికి దాదాపు ముప్ఫై-నలభై సంవత్సరాల కాలం విశేష సేవలందించి నేడు వృద్ధాప్య దశలో విస్మృతిలో ఉన్న మాననీయుల్ని గుర్తించి గౌరవించాలనే లక్ష్యంతో 2001లో 'సేవామూర్తి రంగస్థల సాధన' పురస్కారానికి అజో-విభొ-కందాళం శ్రీకారం చుట్టింది. ఈ పురస్కారానికి రంగస్థల నటులు, దర్శకులు, నాటక రచయితలు, సంగీత - ఆహార్యాది రంగస్థల వనరులు సమకూర్చే కళాకారులు ఎవరైనా అర్హులే.

ప్రసిద్ధ నటులు - రచయిత - దర్శకులు శ్రీ రావి వెంకటచలం 2001 భీమవరం సభల్లో 'సేవామూర్తి రంగస్థల సాధన' పురస్కారాన్ని అందుకున్న మొదటివారు. 2002 నుంచి ప్రతి సంవత్సరం ఈ పురస్కారాన్ని ముగ్గురు కళాకారులకు ఇవ్వాలని అజో-విభొ-కందాళం నిర్ణయించింది. ఫౌండేషన్ ప్రతియేటా నిర్వహిస్తున్న మూడు రోజుల నాటకోత్సవాల్లో ఒక్కొక్క రోజు ఒక్కొక్క కళాకారుని సత్కరించి, పదివేల రూపాయల నగదు, ప్రశంసాపత్రము సమర్పిస్తోంది. రంగస్థలం మీద ఈ పురస్కారం అందజేసే ఆఖరి నిముషం వరకూ "సేవామూర్తి" పురస్కార గ్రహీతకు కూడా ఈ విషయం వివరించకుండా గోప్యంగా వుంచడం ఈ సత్కారం ప్రత్యేకత.

సవినయంగా

**అజో-విభొ-కందాళం ఫౌండేషన్**

## రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారాలు



**శ్రీ రావి వెంకట చలం**

(2001)

మొట్టమొదటి రంగస్థల సేవామూర్తి పురస్కార స్వీకర్త. జీవితమంతా రంగస్థలంతో పెనవేసుకున్న శ్రీ రావి వెంకట చలం తమ 84వ ఏట, భీమవరంలో యీ పురస్కారం అందుకున్నారు.



**శ్రీ కె.ఎల్.నరసింహారావు**

(2002)

హింసావాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం వైపు గ్రామీణ చైతన్యాన్ని మేల్కొలిపే ఉత్తమ రచనలు చేసి ప్రదర్శించిన ఉత్తమ కళాకారుడు శ్రీ కె.ఎల్. నరసింహారావు హైదరాబాద్‌లో యీ పురస్కారాన్ని అందుకున్నారు.



**శ్రీమతి మందలపు ఇందిర**

(2002)

నాటకం వెయ్యటానికి మగవాళ్లే జంకుతున్న రోజుల్లోనే నటిగా రంగ ప్రవేశం చేసి, అర్ధశతాబ్ది పైగా తన నటనా ప్రతిభతో రంగస్థలాన్ని ప్రకాశింపచేసిన శ్రీమతి మందలపు ఇందిర హైదరాబాద్‌లో యీ పురస్కారాన్ని అందుకున్నారు.



**శ్రీ శీతంరాజు వెంకటేశ్వరరావు**

(2002)

నాటక, నవల, సినీరచయిత, పత్రికా సంపాదకుడు, నటుడు, దర్శకుడు అయిన శ్రీ శీతంరాజు వెంకటేశ్వరరావు గారు తమ 80వ ఏట, హైదరాబాద్‌లో యీ పురస్కారాన్ని అందుకున్నారు.



**శ్రీ జి.వి.ప్రసాద్**

(2003)

అతి చిన్న వయసులోనే కళారంగ ప్రవేశంచేసి, నాటకరంగంలో...కళాకారుడిగా స్థిరపడి, అర్ధ శతాబ్దిగా ఉత్తరాంధ్ర రంగస్థలంతో మమేకమైన ధన్యజీవి శ్రీ జి.వి.ప్రసాద్ విజయనగరంలో యీ పురస్కారం పొందారు.



**శ్రీమతి టి.కనకం (తెలుగు కనకం)**

(2003)

సినిమా రంగంలో ఉజ్జ్వలంగా ప్రకాశించి, మరల రంగస్థలాని కొచ్చి, అంతకన్నా సముజ్జ్వలంగా రాణించి, స్త్రీ పాత్రలే కాక పురుష పాత్రలు కూడ ధరించి, రంగస్థల ఉద్దండుల సరసన నటించి, మెప్పించి, శెభాష్ అనిపించుకున్న 'తెలుగు తార' శ్రీమతి టి.కనకం (తెలుగు కనకం) విజయనగరంలో యీ పురస్కారం పొందారు.



శుభాకాంక్షలతో...
మెస్సర్స్. పవన్ కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు - ఆలపాటి వెంకటరత్నం



## శ్రీ సి.యస్.నారాయణ

(2003)

నాటక రచనలే కాక, ఔత్సాహిక నటులకు కరదీపికలుగా పనికొచ్చే రంగస్థల పాఠ్య పుస్తకాలు కూడా రచించిన సుప్రసిద్ధనటులు శ్రీ సి.యస్. నారాయణ విజయనగరంలో యీ పురస్కారం పొందారు.



## శ్రీ కన్నెగంటి నాసరయ్య

(2004)

జాతీయోద్యమ కాలంలో తన బుర్రకథతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి, తదాదిగా రంగస్థలానికి అంకితమై, రంగస్థల కళాకారుల సంక్షేమం కోసం అహరహం కృషి చేసిన నిస్వార్థ కళాజీవి శ్రీ కన్నెగంటి నాసరయ్య తెనాలిలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



## శ్రీ కె.యస్.టి.శాయి

(2004)

తెలుగు నాటకరంగ భీష్మాచార్యులు, గురువులకు గురువు - గుగ్గురువు, గత కాలం నాటకరంగానికీ, సమకాలీన నాటక రంగానికీ ఒక వారధి, ఒక విజ్ఞాననిధి, నటుడు, రచయిత, దర్శకుడు, నిత్యనూతన ప్రయోగశీలి శ్రీ కె.యస్.టి.శాయి తెనాలిలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



## శ్రీ నేతి పరమేశ్వర శర్మ

(2004)

పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయగలిగిన ప్రజ్ఞ కలిగిన నటుడు, వర్తమాన, భావితరాల నాటకరంగ పరిశోధకులకు, అభిమానులకు కరదీపికగా నిలిచే పరిశోధన గ్రంథరచన చేసిన ప్రతిభాశాలి, నిరంతర సేవా తత్పరతే లక్ష్యంగా కలిగిన మాన్యులు శ్రీ నేతి పరమేశ్వర శర్మ తెనాలిలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



## శ్రీ డి.వి.రమణమూర్తి

(2005)

అవిశ్రాంత నాటకరంగ కృషీవలుడు, సుప్రసిద్ధ రంగస్థల, రేడియో, టి.వి., రచయిత, నిస్వార్థ కళాతపస్వి శ్రీ డి.వి.రమణమూర్తి గారు తమ 74వ ఏట కాకినాడలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



## శ్రీమతి తిరుమలశెట్టి సీతాలత

(2005)

నాటకం వల్ల నేను డబ్బు సంపాదించలేదు కాని అంతకంటే విలువైన తృప్తినీ, ఆనందాన్ని సంపాదించుకున్నానని నిజాయితీగా చెప్పే రంగస్థల మహానటి శ్రీమతి తిరుమలశెట్టి సీతాలత కాకినాడలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



## శ్రీ పి.బి. వీరాచార్యులు

(2005)

ఐదు దశాబ్దాలకు పైగా నటుడిగా, రచయితగా, దర్శకుడిగా రంగస్థల అభ్యున్నతికి నిబద్ధతతో నిజాయితీగా సేవలందిస్తున్న శ్రీ పి.బి. వీరాచార్యులు కాకినాడలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



## శ్రీ గన్నిశెట్టి వెంకటేశ్వరరావు

(2007)

ఉన్నత శిల్ప నైపుణ్యం, సమున్నత మానవ విలువలతో కూడిన వీరి రచనలు, నేటికీ సజీవం, స్ఫూర్తిదాయకం. సినిమా సంభాషణలు రాసినా నాటక రచయితగానే గుర్తింపు రావటం నా అదృష్టం, నాకిష్టం కూడా అని సగర్వంగా చెప్పుకునే నిగర్వి శ్రీ గన్నిశెట్టి వెంకటేశ్వరరావు చీరాలలో యీ పురస్కారం పొందారు.



## శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి

(2007)

అనితరసాధ్య నటనా వైదుష్యంతో, అనిర్వచనీయ అభినయ కౌశలంతో ఆంధ్ర నాటక రంగంలో స్త్రీ పాత్ర పోషణలో తనకు సాటి లేరనిపించుకున్న అభినయ కళాభిజ్ఞులు ఆచార్యదేవులు శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి చీరాలలో యీ పురస్కారం పొందారు.

శుభాకాంక్షలతో...

మెస్సర్స్. సాయిగ్రీష్మ కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు - ఈడే మురళీకృష్ణ



## శ్రీ బుద్ధి వీరప్రసాదరావు
(2007)

వంశపారంపర్యంగా రంగస్థల కళలపట్ల కలిగి ఆసక్తితో నటుడిగా రంగప్రవేశం చేసి అత్యున్నత మేకప్ కళాకారునిగా పేరు పొందిన శ్రీ బుద్ధి వీరప్రసాదరావు చీరాలలో యీ పురస్కారం పొందారు.



## శ్రీ పల్లపోతు రాధాకృష్ణ (ఆర్.కె.)
(2008)

సాంఘిక, పౌరాణిక, జానపద నాటకాలలో వైవిధ్యభరిత పాత్రపోషణతో పాటు పలు సాహిత్య, సాంస్కృతిక సేవాసంస్థల సభ్యునిగా నిరంతరం సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై వుండే శ్రీ పల్లపోతు రాధాకృష్ణ (ఆర్.కె.) తమ డెబ్బయిఆరవ ఏట ఏలూరులో యీ పురస్కారం అందుకున్నారు.



## శ్రీమతి అడుసుమిల్లి విజయలక్ష్మి
(2008)

నటనలో నవరసాలను పలికిస్తూ, ఎన్నో పాత్రలను అద్భుతంగా పోషించి, భావితరం నటీమణులకు మార్గదర్శకంగా నిలిచిన శ్రీమతి అడుసుమిల్లి విజయలక్ష్మి ఏలూరులో యీ పురస్కారం అందుకున్నారు.



## శ్రీ మొక్కపాటి కృష్ణమోహన్
(2008)

వైవిధ్యభరిత నటన, ప్రయోగాత్మకదర్శకత్వం, ఆలోచన రేకెత్తించే రచన వీరి స్వంతం. తెలుగు నాటక రంగంలో ఒక సంచలనంగా నిలిచిన శ్రీ మొక్కపాటి కృష్ణమోహన్ ఏలూరులో యీ పురస్కారం అందుకున్నారు.



## శ్రీ గంటెం పెంచెలయ్య
(2009)

నటుడిగా, వాయిద్యకారునిగా, నృత్యసంగీత కళాకారునిగా, ఎంతో పేరుపొందినా, ఏ మాత్రం గర్వం పొందని నిగర్వి శ్రీ గంటెం పెంచెలయ్య గారు నిజమైన రంగస్థల సేవామూర్తి. కడపలో యీ పురస్కారాన్ని పొందారు.



## శ్రీ ఆళ్వారి వెంకటయ్య
(2009)

పద్యనాటకం ఎలా ప్రదర్శించాలో ఈ తరానికి చూపిన మార్గదర్శి శ్రీ ఆళ్వారి వెంకటయ్య కడపలో యీ పురస్కారాన్ని పొందారు.



## శ్రీ నెమలికంటి తారకరామారావు
(2009)

నాటక రచయితగా, నటుడిగా, విలక్షణ నాటక కర్తగా గుర్తింపు పొందిన శ్రీ నెమలికంటి తారకరామారావు కథా రచయితగా కూడ ప్రసిద్ధులు. కడపలో యీ పురస్కారాన్ని పొందారు.



## శ్రీ భట్టు కృష్ణమూర్తి
(2011)

బాల్యంలో నాటకాల్లో వేషాలు వేసి. తరువాత వేషాలను తీర్చిదిద్దే మేకప్ కళాకారునిగా జీవనయానం చేస్తున్న ప్రకాశం జిల్లా వేటపాలెం వాస్తవ్యులు శ్రీ భట్టు కృష్ణమూర్తి తమ ఎనభయ్యో ఏట బాపట్లలో యీ పురస్కారాన్ని అందుకున్నారు.



## శ్రీ కారుమూరి సీతారామయ్య
(2011)

నటుడిగా పరిషత్ పోటీల న్యాయ నిర్ణేతగా గత ఐదు దశాబ్దాలుగా ఆంధ్రదేశమంతా సుపరిచితులైన ప్రకాశం జిల్లా పర్చూరు వాస్తవ్యులు శ్రీ కారుమూరి సీతారామయ్య ఏడుపదులు దాటిన వయసులో బాపట్లలో యీ పురస్కారాన్ని అందుకున్నారు.



## శ్రీ నాదెండ్ల వెంకటేశ్వర్లు
(2011)

పౌరాణిక రంగస్థల కళాకారునిగా గత అరవై ఏళ్లుగా పద్య నాటకాల్లో అనేక పాత్రలు పోషించిన బాపట్ల వాస్తవ్యులు శ్రీ నాదెండ్ల వెంకటేశ్వర్లు తమ స్వస్థలం బాపట్ల లోనే యీ పురస్కారాన్ని అందుకున్నారు.



శుభాకాంక్షలతో...
మెస్సర్స్ సాయి కృష్ణ కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు – కొండబోలు నాగేశ్వర రావు, పాములపాటి విజయలక్ష్మి



### శ్రీ తూతిక భద్రయ్య
(2012)

తండ్రి నుంచి సంక్రమించిన కళావారసత్వం, శ్రుతిపక్వమైన మంచి గాత్రం వీరి సొత్తు. మేకప్, రంగాలంకరణ కళలలో మంచి ప్రావీణ్యం కలిగి, హెడ్‌మాస్టర్‌గా రిటైరయిన శ్రీ తూతిక భద్రయ్య శ్రీకాకుళంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



### శ్రీమతి ఈర్ణి కొండమ్మ
(2012)

15వ ఏటనే నాటకరంగ ప్రవేశం చేసి, ఉద్దండ కళాకారుల సరసన నటించి, 2000 ప్రదర్శనలు యిచ్చి, 65 ఏళ్ళ వయసులో శరీరశ్రమే జీవనాధారం అయిన శ్రీమతి ఈర్ణి కొండమ్మ శ్రీకాకుళంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



### శ్రీ కె.కె.ఎల్.స్వామి
(2012)

ఆంధ్రదేశం నలుమూలలా ప్రతి పరిషత్ పోటీలో పాల్గొంటూ, గ్రామీణ కళాకారులకు శిక్షణ ఇస్తూ, నటనే ఊపిరిగా బతుకుతున్న రచయిత, నటుడు, దర్శకుడు శ్రీ కె.కె.ఎల్.స్వామి శ్రీకాకుళంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



### శ్రీ జి.ఎ.సత్తార్
(2013)

పద్యనాటకరంగంతో నలభై సంవత్సరాల అనుబంధం, రాయబారం, శ్రీకృష్ణ తులాభారం నాటకాలలో కృష్ణపాత్ర, చింతామణిలో భవానీశంకర్, బాలనాగమ్మలో కార్యవర్ధిరాజు మొదలైన పాత్రలను అద్భుతంగా పోషించిన పౌరాణిక నటులు శ్రీ జి.ఎ.సత్తార్. శ్రావ్యమైన గాత్రం, సుస్పష్టమైన పద్యపఠనం వీరిసొత్తు. 81 సంవత్సరాల వయసులో అనంతపురంలో యీ పురస్కారాన్ని అందుకున్నారు.



### శ్రీ గాజుల కరిబసప్ప
(2013)

పాలువాయి గ్రామవాస్తవ్యులైన శ్రీ గాజుల కరిబసప్ప దాదాపు 45 సంవత్సరాలనుండి పౌరాణిక నటునిగా వివిధ నాటకాలలో విభిన్న పాత్రలు పోషిస్తూ, గ్రామీణ పద్యనాటక నటుడిగా కళాసేవ చేస్తున్నారు. మాయల ఫకీరు పాత్ర దాదాపు 140 పర్యాయములు ప్రదర్శించారు. 80 సంవత్సరాల వయసులో అనంతపురంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు.



### శ్రీ జమునారావు
(2013)

శ్రీ జమునారావు తబలా వాద్యకారునిగా స్వర్గీయ ఈలపాట రఘురామయ్య గారికి సహకరించటమే కాక, పలు పద్య నాటకాలలో శ్రీకృష్ణ, కర్ణ, భవానీశంకర్, కార్యవర్ధి మొదలైన పాత్రలను పోషించి పౌరాణిక నటులుగా పేరు గడించారు. 40 సంవత్సరాల రంగస్థల అనుభవం కల్గిన శ్రీ జమునారావు తమ 72వ ఏట అనంతపురంలో యీ పురస్కారాన్ని అందుకున్నారు.



### శ్రీ ధూళిపాళ రెడ్డెయ్య
(2014)

గుంటూరు జిల్లా బాపట్ల శ్రీ ధూళిపాళ రెడ్డెయ్య స్వస్థలం. ఫైన్ ఆర్ట్ థియేటర్స్ (బాపట్ల) సంస్థ ప్రదర్శించిన అనేక నాటక, నాటికలలో పాత్రధారణ చేసారు. ఆంధ్రదేశంలో పలు పరిషత్ పోటీలలో పాల్గొన్నారు. నటుడిగానే కాక క్రమశిక్షణ గల కార్యకర్తగా కూడా గుర్తింపు పొందిన వీరు పొన్నూరులో యీ పురస్కారాన్ని అందుకున్నారు.



### నూతక్కి సుబ్బారావు
(2014)

'అంగదుడు' - అంటే నూతక్కి సుబ్బారావే! అని పౌరాణిక నాటక రంగంలో తిరుగులేని గుర్తింపు పొందిన వీరు తన పదునాల్గవ ఏటే ఆ పాత్ర పోషించి, ఇప్పటికి నాల్గువేల ప్రదర్శనలలో నటించారు. పొన్నూరులో, 81 ఏళ్ళ నూతక్కి సుబ్బారావు రంగస్థల సేవామూర్తి పురస్కారం అందుకున్నారు.



### శ్రీ గుడిమెళ్ళ శివరామకృష్ణ శాస్త్రి
(2014)

'గుంటూరు శాస్త్రి' గా తెలుగు నాటక, సినీ రంగాలవారికి సుపరిచితులైన శ్రీ గుడిమెళ్ళ శివరామకృష్ణ శాస్త్రి సుప్రసిద్ధ రంగస్థల దర్శకులు మరియు నాటక, సినీ నటులు. 'శాస్త్రీయం' అనే నాటక సమాజాన్ని స్థాపించి, ఆంధ్రదేశం అంతటా పలు నాటకాలు విజయవంతంగా ప్రదర్శించారు. తెలుగు నాటకచరిత్రలో సుస్థిరస్థానం సంపాదించుకుని, పలు సినిమాలలో విలన్‌గా నటించి, డెబ్భయ్ సంవత్సరాల వయసులో కూడా రంగస్థల సేవలోనే జీవితానందాన్ని చూసుకుంటున్న శ్రీ శాస్త్రిగారు పొన్నూరులో యీ పురస్కారాన్ని అందుకున్నారు.

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. వి.ఆర్.కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు - చల్లా అంజిరెడ్డి



**శ్రీ వడ్లమూడి సూర్యప్రకాశరావు**
(2014)

తెనాలి వాస్తవ్యులైన శ్రీ వడ్లమూడి సూర్యప్రకాశరావు సుప్రసిద్ధ హార్మోనిస్ట్, మూడు తరాల పద్యనాటక కళాకారులకి సంగీతగురువు. లబ్ధప్రతిష్టులైన ఎందరో పౌరాణిక నటులు వీరివద్ద శిక్షణ పొందారు. ఎనభై సంవత్సరాల వయసులో ఎందరికో పద్యం ఎలా పాడాలో నేర్పుతూ, పేరు పొందిన కళాకారులకు హార్మోనియమ్ వాద్య సహకారం అందించి, రంగస్థల సేవలోనే తరించిన వీరిని ఫౌండేషన్ రంగస్థల సేవామూర్తి పురస్కారంతో సత్కరించింది. (ఈ పురస్కారం వీరికి చీరాలలో ఒక ప్రత్యేక కార్యక్రమంలో అందచేయటం జరిగింది)



**శ్రీ బుద్దా కాశీ**
(2015)

డెబ్బయి ఏళ్ల బుద్దా కాశీ గారికి నలుబది ఐదేళ్ల రంగస్థల జీవితానుభవం. ఏభైకి పైగా ప్రసిద్ధ చారిత్రక, సాంఘిక నాటకాల్లో ముఖ్యపాత్రల పోషణ. ఇరవై నాటకాలకు దర్శకత్వబాధ్యత. సంపన్న కుటుంబంలో పుట్టి, రంగస్థల సేవలోనే కాలాన్ని, కాసుల్ని ఖర్చు చేసుకున్న రంగస్థల సేవామూర్తి.



**శ్రీ శివాజీ** (2015)

వయస్సు 45 అయినా, పాతికేళ్లుగా తెలుగు నాటకరంగంతో అనుబంధం. దాదాపు ముప్పయి నాటకాలలో నటన, చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని నాటక సమాజాలవారికి ఐచ్ఛికంగా మేకప్ సేవలందించటమే కాక, కర్టెన్‌లు కట్టడం దగ్గర్నుంచి, రంగస్థల నిర్మాణం వరకు అందరికీ సాయంచేసే శ్రీ శివాజీ అనకాపల్లిలో యీ పురస్కారం అందుకున్నారు.



**శ్రీ దాసుపంతులు** (2015)

అర్చక వృత్తి, ప్రవృత్తి నటరాజార్చన, నలభై ఏళ్ల నటనానుభవం, ఎన్నో నాటకాల్లో, నాటికల్లో సహాయనటుడిగా నటించి, మెప్పించిన శ్రీ దాసు పంతులు అనకాపల్లిలో ఫౌండేషన్ వారి సేవామూర్తి పురస్కారగ్రహీత.



**శ్రీ తోట నరసింహారావు** (2016)

రచయిత, దర్శకులు అయిన శ్రీ తోట నరసింహారావు అరవై సంవత్సరాలుగా నాటకరంగానికి నిస్వార్థ సేవకులు. ప్రజానాట్యమండలి సభ్యులు. పౌరాణిక నాటకాల్లోనూ, సాంఘిక నాటకాల్లోనూ అనేక పాత్రలు పోషించారు.



**జనాబ్ షేక్ ఖాదర్** (2016)

జనాబ్ షేక్ ఖాదర్ రంగస్థల సేవకులు - కార్యకర్త - నిర్విరామ శ్రామికులు వీరు. 2016వ సంవత్సరం చిలకలూరిపేటలో రంగస్థల సేవామూర్తి పురస్కార గ్రహీత.



**శ్రీ జరుగుల రామారావు**
(2016)

శ్రీ జరుగుల రామారావు నటులు, రచయిత, దర్శకులు, నిర్వాహకులు. దాదాపు 20 గ్రామాలలో ఔత్సాహిక నాటక సమాజాలను ఏర్పాటుచేసి, వందలాది కళాకారులను తీర్చిదిద్దిన కర్మయోగి. 7 నాటక పరిషత్తుల ఏర్పాటుకు కారణభూతులైన రంగస్థల సేవామూర్తి శ్రీ జరుగుల రామారావు (జాలాది).



**డా. మొగిలి వీర్రాజు**
(2017)

వైద్యవృత్తి నిర్వహిస్తూనే నాటకరంగానికి బహుముఖీనమైన సహకారాన్ని అందిస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా వారు నటునిగా రంగస్థలంలో రాణించారు డా. వీర్రాజు.



**శ్రీ నమ్మి వెంకటరావు**
(2017)

తెలుగు రంగస్థలంపై 35 సంవత్సరాలు సాంకేతిక నిపుణుడుగా లైటింగు, సెట్టింగు విభాగంలో విశేష సేవలందిస్తున్నారు. ఈ నాటికీ లాభాపేక్ష లేకుండా నాటకరంగ అభ్యుదయానికి స్వచ్ఛందగా పనిచేస్తున్న ఉత్తములు వెంకటరావుగారు.



**శ్రీ దేవరకొండ సుబ్రహ్మణ్యం**
(2017)

అనేక సంవత్సరాలుగా ఢిల్లీ నగర నివాసి అయినప్పటికి తెలుగు నాటకానికి అపురూప సేవలందిస్తున్నారు. ఢిల్లీకి వెళ్ళే తెలుగు కళాకారులకు అండదండలు అందించే గొప్ప సహృదయులు దేవరకొండ వారు.



శుభాకాంక్షలతో...
శ్రీ షిర్డి సాయి బృందావనము ఎవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు - కాకుమాను కృష్ణ

## జనవరి 4, 2018 గురువారం - ఉ. 9.00 నుంచి 12.00 వరకు
## అజో-విభొ-కందాళం ఫౌండేషన్ మిత్రుల - శ్రేయోభిలాషుల హార్దిక సమావేశము

## జనవరి 4, 2018 గురువారం - సా.గం. 6.00 నుంచి 7.15 వరకు
# కథా నాటిక పోటీల ప్రారంభ సభ

**స్వాగతం**
**డా. డి.యస్.ఎన్. మూర్తి,** హైదరాబాద్
కన్వీనర్, ఆహ్వాన సంఘం, అజో-విభొ-కందాళం ఫౌండేషన్

**సభాధ్యక్షులు**
**శ్రీ పిన్నమనేని మృత్యుంజయరావు** గుంటూరు
అధ్యక్షుడు, సంస్కృతి

**ముఖ్యఅతిథి - ప్రతిభా వైజయంతి ఆవిష్కర్త**
**శ్రీ వాసిరెడ్డి విద్యా సాగర్,** నంబూరు
ఛైర్మన్, వి.వి.ఐ.టి.

**సభాప్రారంభకులు - నాటికల పుస్తక ఆవిష్కర్త**
**శ్రీ అంబటి మురళీకృష్ణ**
వివేకా సర్వీస్ సొసైటి, బాపట్ల

**పోటీ నాటికల పరిచయం**
**శ్రీ కరణం సురేష్**
ప్రాథమిక పరిశీలకులు - గుంటూరు

**"తెలుగు నాటక రంగంలో ఒక విశిష్ట వ్యక్తికి చిరు సత్కారం"**

# పోటీ నాటికల ప్రదర్శన

**రా.గం. 7.30**
కళాంజలి, ప్రగతి నగర్, హైదరాబాద్ వారి **"ఆనంతానంతం"**
మూలకథ : శ్రీ బాలగంగాధర్ తిలక్ (ఊరి చివర ఇల్లు) నాటకీకరణ : శ్రీ ఎ. భాస్కర్ చన్ద దర్శకత్వం : శ్రీ కొల్లా రాధాకృష్ణ

**రా.గం. 8.30**
**రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారం**
(పదివేల రూపాయల నగదు బహుమతి - జ్ఞాపిక)

**రా.గం. 9.00**
స్నేహా ఆర్ట్స్, వింజనంపాడు వారి **"భూమి దుఃఖం"**
మూలకథ : శ్రీ రామా చంద్రమౌళి నాటకీకరణ : శ్రీ బి.వి.ఆర్. శర్మ దర్శకత్వం : శ్రీ ఏపూరి హరిబాబు

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. శ్రీ ఎస్.ఆర్. కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు – సక్కుర్తి వర ప్రసాద్

## జనవరి 5, 2018 శుక్రవారం- ఉ. 10.00 నుంచి 12.30 వరకు

## శ్రీ పాటిబండ్ల ఆనందరావు గారి రంగస్థల కృషి సమాలోచన సదస్సు

| సభాధ్యక్షులు: | వక్తలు: | | |
|---|---|---|---|
| **డా. కందిమళ్ళ సాంబశివరావు**<br>ఉపాధ్యక్షుడు, ఆం.ప్ర. నాటక అకాడమి | **శ్రీ గుమ్మళ్ల బలరామయ్య,**<br>ఐ.ఎ.ఎస్ (రిటైర్డ్) - హైదరాబాద్ | **శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న)**<br>ప్రజానాట్యమండలి, ఒంగోలు | **డా. శ్రీపతి రాముడు**<br>కేంద్రీయ విశ్వవిద్యాలయము - హైదరాబాద్ |

### జనవరి 5, 2018 శుక్రవారం- మ॥12.30 నుంచి 1.00 వరకు

**పుస్తకావిష్కరణ : అశ్వఘోష విరచిత బుద్ధచరితమ్ - టీకా తాత్పర్య సహితం** రచన : **డా. భాస్కర్ హనుమత్ కొంపెల్ల - U.S.A.**

### జనవరి 5, 2018 శుక్రవారం- సా॥ 6.00 నుంచి 7.00 వరకు

**"సరిలేరు నీ కెవ్వరు - విశిష్ట రంగస్థల పురస్కార"** సభ (నాటక రంగంలో గణనీయ కృషిచేస్తున్న తెలుగు వెలుగులకు అందిస్తున్న పురస్కారం)

ప్రశంసాపత్రము, జ్ఞాపిక, రూ. 25,000 నగదు బహూకరణ

పురస్కార గ్రహీత : **శ్రీ పాటిబండ్ల ఆనందరావు** ఒంగోలు.

| సభాధ్యక్షులు: | ముఖ్య అతిథి: | ఆత్మీయ అతిథి | ఆత్మీయ అతిథి |
|---|---|---|---|
| **డా. పెద్ది రామారావు**<br>ప్లానింగ్ కమీషన్<br>సభ్యులు | **డా. డి. విజయభాస్కర్**<br>సంచాలకులు,<br>భాష సాంస్కృతిక శాఖ | **డా. సాకం నాగరాజు**<br>కార్యనిర్వాహక కార్యదర్శి,<br>అరసం ఆ.ప్ర., తిరుపతి. | **డా. భాస్కర్ హనుమత్ కొంపెల్ల**<br>Chief Architect, Data Analytics<br>Consultancy, PA, USA. |



### శ్రీ పాటిబండ్ల ఆనందరావు గారి సంక్షిప్త పరిచయం

ఒంగోలు వాస్తవ్యులైన పాటిబండ్ల ఆనందరావుగారు సుప్రసిద్ధ నాటక రచయిత, నటులు, దర్శకులు. 1984లో "దర్పణం" నాటికతో రంగప్రవేశం చేసిన వీరు తదనంతరం వివిధ నాటికలు, నాటకాలతో రచయితగా తెలుగునాటకరంగంలో సుస్థిరస్థానం సంపాదించుకున్నారు. స్వీయరచన, దర్శకత్వంలో 4 గంటలు కొనసాగే వీరి "పడమటిగాలి" నాటక ప్రదర్శన ఒక ప్రభంజనం సృష్టించి ప్రేక్షకుల జేజేలు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. నాటకమే జీవితంగా తెలుగు నాటకరంగానికి విశిష్ట సేవలందిస్తున్నారు శ్రీ ఆనందరావు.

## పోటీ నాటికల ప్రదర్శన

**రా.గం. 7.15**

శ్రీ కళానికేతన్, హైదరాబాద్ వారి **"మనసు చెక్కిన శిల్పం"**

మూలకథ & నాటకీకరణ : శ్రీ రావుల పుల్లాచారి, (అమ్మోరు) దర్శకత్వం : శ్రీ వెంకట్ గోవాడ

**రా.గం. 8.15**

**రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారం**

(పదివేల రూపాయల నగదు బహుమతి - జ్ఞాపిక)

**రా.గం. 8.30**

జనశ్రేణి, విజయవాడ వారి **"గుర్తు తెలియని శవం"**

మూలకథ : ఏ.యన్. జగన్నాథశర్మ నాటకీకరణ : శ్రీ యల్లాప్రగడ భాస్కరరావు దర్శకత్వం : శ్రీ వై.యస్. కృష్ణేశ్వరరావు

**రా.గం. 10.00**

మణికంఠ ఆర్ట్స్, కొండెవరం వారి **"బంధాల బరువెంత"**

మూలకథ : శ్రీమతి జాస్తి రమాదేవి నాటకీకరణ & దర్శకత్వం : శ్రీ చెలికాని వెంకట్రావు



శుభాకాంక్షలతో...
మెస్సర్స్. శ్రీ సాయి వెంకటేశ్వర కన్‌స్ట్రక్షన్స్ – ఆళ్ల విజయ కుమార్ రెడ్డి

## జనవరి 6, 2018 శనివారం - ఉ. 10.00 నుంచి 12.30 వరకు

## డా. వేదగిరి రాంబాబు గారి సాహిత్య కృషి సమాలోచన సదస్సు

సభాధ్యక్షులు : **శ్రీసుధామ**, సాహితీవేత్త - హైదరాబాద్

వక్తలు:

**డా. సామల రమేష్‌బాబు**
అధ్యక్షులు తెలుగు భాషోద్యమ సమాఖ్య

**శ్రీ సింగమనేని నారాయణ**
సాహితీవేత్త - అనంతపురం

**శ్రీమతి శారదా అశోకవర్ధన్**
సాహితీవేత్త - హైదరాబాద్

**శ్రీ వేదం సూర్యప్రకాశం**
సాహితీవేత్త - నెల్లూరు

**శ్రీ సింహప్రసాద్**
సాహితీవేత్త - హైదరాబాద్

**శ్రీ కలగా శ్రీరామ్**
సాహితీవేత్త - హైదరాబాద్

**శ్రీ జి. నరసింహమూర్తి**
సాహితీవేత్త - హైదరాబాద్

**శ్రీ కాటూరి రవీంద్ర త్రివిక్రమ్**
సాహితీవేత్త - విజయవాడ

**శ్రీ ఎస్.వి.ఎస్. లక్ష్మీనారాయణ**
కార్యదర్శి, సాహితీసమాఖ్య - గుంటూరు

## జనవరి 6, 2018 శనివారం - మ.గం. 12.30 నుంచి 1.00 వరకు

పుస్తకావిష్కరణ : "అదృష్ట హస్తపు అస్పృశ్య స్పర్శ" (నవల) మరియు "స్వల్పజ్ఞుడు" (కథల సంపుటి) రచన : డా. తాడికొండ కె. శివకుమార్ శర్మ U.S.A.

## పోటీ నాటికల ప్రదర్శన

**సా.గం. 4.00**

అరవింద ఆర్ట్స్, తాడేపల్లి వారి **"మధుపర్కాలు"**

మూలకథ : శ్రీ రావూరు వెంకట సత్యనారాయణ నాటకీకరణ : శ్రీ వల్లూరి శివప్రసాద్ దర్శకత్వం : శ్రీ గంగోత్రి సాయి

## జనవరి 6, 2018 శనివారం - సా॥ 6.00 నుంచి 7.00 వరకు

**విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధన పురస్కార సభ (సాహిత్య కృషిచేస్తున్న తెలుగు వెలుగులకు అందిస్తున్న పురస్కారం)**

**ప్రశంసాపత్రము, జ్ఞాపిక, రూ. 50,000 నగదు బహూకరణ**

**విశిష్ట సాహితీమూర్తి జీవితకాల సాధన పురస్కార గ్రహీత : డా. వేదగిరి రాంబాబు గారు,** హైదరాబాద్

**సభాధ్యక్షులు**
**శ్రీ జె.ఎస్. మూర్తి (విహారి)**
సాహితీవేత్త - హైదరాబాద్

**ముఖ్య అతిథి**
**డా. కె.వి. రమణాచారి,** ఐ.ఎ.ఎస్(రిటైర్డ్),
సాహితీవేత్త, తెలంగాణా రాష్ట్రప్రభుత్వ సలహాదారు- హైదరాబాద్

**విశిష్ట అతిథి**
**శ్రీ రావులపాటి సీతారామారావు** ఐ.పి.ఎస్(రిటైర్డ్),
Former Chairman, A.P. Police Housing Corporation

**ఆత్మీయ అతిథి**
**డా. కె.బి. లక్ష్మి**
సాహితీవేత్త, హైదరాబాద్

**ఆత్మీయ అతిథి**
**డా. తాడికొండ కె. శివకుమార్ శర్మ**
Sr. Systems Engineer Constallation, Software Engineering, M.D., USA.



### డా. వేదగిరి రాంబాబు గారి సంక్షిప్త పరిచయం

డా. వేదగిరి రాంబాబు గారు తెలుగు సాహితీరంగంలో కథానికా వైతాళికులుగా సుప్రసిద్ధులు. అగ్రశ్రేణి పరిశోధనాత్మక కథా రచయిత. తెలుగు కథకు - కథకులకు వీరి తోడ్పాటు బహుముఖీనమైనది. వీరి రచనలు విశ్వవిద్యాలయ స్థాయి విద్యార్థులకు పాఠ్యాంశాలుగా, రిఫరెన్స్ పుస్తకాలుగా కొనసాగుతున్నాయి. పాఠశాల స్థాయి బాలబాలికల కొరకు వీరు బాలసాహిత్యాన్ని కూడా సృజించారు. రచయితగా, సంపాదకునిగా, పరిశోధకునిగా, విమర్శకునిగా, ప్రచురణకర్తగా, లఘుచిత్రాల నిర్మాతగా వీరి కృషి ఎనలేనిది. సృజనశీల సాహితీవేత్తగా, నిస్వార్థ సాహితీ సేవకునిగా నిరుపమాన సేవలందిస్తున్నారు రాంబాబుగారు.

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. శ్రీ ఆర్. ఆర్. కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు, మేడూరి రామకృష్ణ పరమ హంస, చేబియ్యం పూర్ణచంద్రరావు

## జనవరి 6, 2018 శనివారం పోటీ నాటికల ప్రదర్శన

**రా.గం. 7.15లకు** రసధ్వని గ్రామీణ సాంస్కృతిక సేవా సమితి, పొగిరి వారి **"ధారపాలెం మెజార్టీ"**

మూలకథ & నాటకీకరణ : శ్రీ చింతకింది శ్రీనివాసరావు దర్శకత్వం : శ్రీ కె. కె. ఎల్. స్వామి

**రా.గం. 8.15 రంగస్థల సేవామూర్తి జీవితకాల సాధన పురస్కారం** (పదివేల రూపాయల నగదు బహుమతి - జ్ఞాపిక)

**రా.గం. 8.30**

తెలుగు కళా సమితి, విశాఖపట్నం వారి **"కుక్క పిల్ల"**

మూలకథ & నాటకీకరణ : శ్రీ భారతుల రామకృష్ణ దర్శకత్వం : శ్రీ జె. సుబ్రహ్మణ్య సతీష్

**రా.గం. 10.00**

గంగోత్రి, పెదకాకాని వారి **"పచ్చ చంద్రుడు"**

మూలకథ : శ్రీ జి.వి. కృష్ణారావు (చేసుకున్న ఖర్మ) నాటకీకరణ : డా. బొక్కా శ్రీనివాస్ దర్శకత్వం : శ్రీ నాయుడు గోపి

## జనవరి 7, 2018 ఆదివారం - ఉ. 10.00 నుంచి 12.00 వరకు

### ప్రతిభామూర్తి పురస్కార గ్రహీత "శ్రీ లంకా సూర్యనారాయణ" కృషిసమాలోచన సదస్సు

సభాధ్యక్షులు : **శ్రీ మోదుగుల రవికృష్ణ**

సంపాదకులు, ప్రతిభా వైజయంతి – 2018 – గుంటూరు

| విషయము | | వక్తలు |
|---|---|---|
| నాకు తెలిసిన సూర్యనారాయణ | : | **డా. ఆరేటి కృష్ణ కుమారి,** కథారచయిత్రి, గుంటూరు |
| పుస్తక ప్రభాకరుడు | : | **శ్రీ పెనుగొండ లక్ష్మీనారాయణ,** జాతీయ అధ్యక్షుడు, అరసం, గుంటూరు |
| పుస్తక పఠనము – ఆవశ్యకత | : | **శ్రీ రావెల సాంబశివరావు,** సాహితీవేత్త, గుంటూరు |
| సూర్యనారాయణీయం | : | **డా. బీరం సుందరరావు,** సాహితీవేత్త, చీరాల |
| లంకా వారి వ్యక్తిత్వం | : | **శ్రీ పిన్నమనేని మృత్యుంజయరావు,** సాహితీవేత్త, గుంటూరు |
| నేనెరిగిన సూర్యనారాయణ | : | **డా. భూసురపల్లి వేంకటేశ్వర్లు,** సాహితీవేత్త, గుంటూరు |
| మా గురువుగారు | : | **శ్రీవాసిరెడ్డి విక్రాంత్,** సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హైదరాబాద్ |
| అన్నమయ్య గ్రంథాలయం | : | **శ్రీమతి ఎన్. సుభాషిణి,** అన్నమయ్య గ్రంథాలయం, గుంటూరు |

## జనవరి 7, 2018 ఆదివారం- మ॥ 12.30 నుంచి 1.00 వరకు

**పుస్తకావిష్కరణ : "నమస్సుమాంజలి"** రచన : **డా. చంద్రుపట్ల తిరుపతి రెడ్డి** U.S.A.



శుభాకాంక్షలతో...

మెస్సర్స్. శ్రీ సాయి వెంకటేశ్వర కన్‌స్ట్రక్షన్స్ – ఆళ్ల విజయ కుమార్ రెడ్డి

## జనవరి 7, 2018 ఆదివారం - సా॥ 6.30 నుంచి 8.30 వరకు

# ప్రతిభామూర్తి పురస్కారోత్సవ సభ

**(ఉపజ్ఞాన్వితమైన ప్రతిభను ఆవిష్కరించిన తెలుగు వెలుగులకు అందిస్తున్న పురస్కారం)**

**ప్రశంసాపత్రము, జ్ఞాపిక, రూ. 1,00,000 నగదు**

**పురస్కార గ్రహీత**

## శ్రీ లంకా సూర్యనారాయణ గారు, గుంటూరు

**సభాధ్యక్షులు**
**ఆచార్య మొదలి నాగభూషణశర్మ**
ప్రముఖ నాటక రచయిత, దర్శకులు, విమర్శకులు – తెనాలి

**ముఖ్య అతిథి**
**ఆచార్య చంద్రుపట్ల తిరుపతి రెడ్డి**
Professor of Mechanical Engineering, Rowan University, NJ USA.

**విశిష్ట అతిథి :**
**శ్రీ నందివెలుగు ముక్తీశ్వరరావు,** IAS (Retd.)
ప్రత్యేక అధికారి, తి.తి.దే.– తిరుపతి

**ఆత్మీయ అతిథి**
**శ్రీ శ్రీరమణ**
సాహితీవేత్త – హైదరాబాద్

**ఆత్మీయ అతిథి**
**శ్రీమతి మంజులూరి కృష్ణ కుమారి**
విశ్రాంత సంచాలకులు, ఆకాశవాణి – విజయవాడ

**ఆత్మీయ అతిథి**
**శ్రీ ఎ.ఆర్.డి. ప్రసాద్**
ఇన్ఫర్మేషన్ సైంటిస్ట్. డి.ఆర్.టి.సి.– బెంగుళూరు



### శ్రీ లంకా సూర్యనారాయణ సంక్షిప్త పరిచయం

అవిశ్రాంత సరస్వతీ సేవా దురంధరులైన లంకా సూర్యనారాయణ గారికి చిన్నప్పటి నుండి పుస్తకాలు చదవడమంటే ఆసక్తి ఉండేది. టెన్త్ పాసయి ఇంటర్‌లోకి వచ్చిన తర్వాత ఈ ఆసక్తి అభిరుచిగా మారింది. ఇక అక్కడి నుండి ఆయన పుస్తకాల సేకరణ హాబీగా మలచుకున్నారు. 1951 నుంచి ఇప్పటిదాకా ఆయన సేకరించినవి దాదాపుగా లక్ష పుస్తకాలు. చదువు పూర్తయి సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో ఉద్యోగములో చేరినప్పటి నుండి చదవాలనిపించిన ప్రతి పుస్తకాన్ని ఆయన కొనే చదివేవారు. వారపత్రికలు, రాజకీయ వారపత్రికలు, నవలలూ, కథా సంపుటాలు, ఇంగ్లీషు మ్యాగజైన్స్ ఇలా ఒకటేమిటి, కంటికి కనిపించిన ఏ పుస్తకము ఆయన చేతిని దాటిపోలేదు. గ్రంథపఠనం మీద చాలామందికి ఆసక్తి ఉంటుంది. అయితే చదివిన ప్రతి గ్రంథాన్ని భద్రపరచుకోవటం అందరికీ సాధ్యపడే విషయం మాత్రం కాదు. తాను చదివిన ప్రతి పుస్తకాన్ని దాచుకోవటం 65 ఏళ్ళ క్రితం మొదలుపెట్టిన వీరు ఇప్పటికి దాచినవి లక్షా అయిదువేల రెండువందలు (1,05,200) తాను సేకరించిన సాహితీ సంపదంతా స్వీయార్జనే. ఆయన గడచిన 65 సం॥లుగా సేకరించిన ఈ సాహిత్య సంపద తన తదనంతరం రాబోయే తరాలకు కరదీపికలు కాగలవనే ఆశతో ఈ గ్రంథాలను ప్రజలకు అంకితం చేయాలని నిర్ణయించుకొని 82 సం॥ల ప్రాయంలో ఉన్న వీరు గుంటూరులోని బృందావన్ గార్డెన్స్, శ్రీ వేంకటేశ్వర దేవాలయమునకు చెందిన శ్రీ అన్నమయ్య సేవా సమితి నిర్వహణలోని అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయానికి వీటిని అప్పగించారు.

## రా.గం. 9.00 - నాటిక పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ

సభాధ్యక్షులు : **డా. డి.యస్.ఎన్. మూర్తి,** హైదరాబాద్

కార్యక్రమ వ్యాఖ్యాత : వ్యాఖ్యాన వాచస్పతి **దాసరి చంద్రశేఖర్**

శుభాకాంక్షలతో...
**వివా స్కూల్, నంబూరు.**

## అజో-విభొ- కందాళం ఫౌండేషన్ సవినయంగా సమర్పిస్తున్న తెలుగు పుస్తక మణిహారం

www.avkf.org/books

ఇదొక తెలుగు పుస్తక ఉద్యానవనం

మన సంస్కృతి, సంప్రదాయం, సంగీతం, పురాణం, ఇతిహాసం, ఆధ్యాత్మికం, విమర్శ, కవిత్వం, కథ, నవల, నాటకం, జీవిత చరిత్ర, యాత్రా చరిత్ర ...

ఇలా ఏ వాఙ్మయ శాఖలోనైనా సరే, నిన్నటి విలువైన పుస్తకాలు, విలువకట్టలేని ఈనాటి పుస్తకాలు పది కాలాలు నిలిచే పుస్తకాలు మీకు అందించాలనే మా ధ్యేయం.

తెలుగు పుస్తకం ఏదైనా వెలువడిందే తడవుగా చక్కటి పరిచయ వాక్యాలతో ప్రపంచం మొత్తానికీ తెలియజేసే గవాక్షమే మా బుక్ లింక్.

వేలి కొసల క్లిక్ తో సకల సారస్వతం మీ ముందుంచాలని మా ప్రయత్నం.

మా బుక్ లింక్ ఎందరో వరిష్ఠ సాహిత్యకారుల బృహత్ పుస్తక భాండాగారం.

అంతేకాదు!

ఎంచి కూర్చిన మంచి పుస్తకాలతోపాటు సంగీతామృతాన్ని పంచే ఆడియో, వీడియో సి.డి.లు మీరు కోరుకునే చలనచిత్రాల సిడిలు కూడా ఇక మా బుక్ లింక్‌లో ఉపలబ్ధం.

### అజో-విభొ- కందాళం ప్రచురణలు

యువ నుంచి యువ దాక - **శ్రీ ఇంద్రగంటి శ్రీకాంతశర్మ** (సంపాదకుడు)

హంపీ నుంచి హరప్పా దాక - **శ్రీ తిరుమల రామచంద్ర**

పద్యకవితాపరిచయం - **శ్రీ బేతవోలు రామబ్రహ్మం**

ఇది కల్పవృక్షం - **శ్రీ వడలి మందేశ్వరరావు**

కథాయాత్ర - **శ్రీ మధురాంతకం రాజారాం**

మరపురాని మనీషులు - **శ్రీ తిరుమల రామచంద్ర**

సాహితీ వైజయంతి - **శ్రీ అక్కిరాజు రమాపతిరావు** (సంపాదకుడు)

ఉన్నమాట - **శ్రీ యం.వి.ఆర్. శాస్త్రి**

ఏది చరిత్ర? - **శ్రీ యం.వి.ఆర్. శాస్త్రి**

వ్యాసగౌతమి - **శ్రీ బేతవోలు రామబ్రహ్మం**

నాట్యావధానం - **శ్రీ ధారా రామనాథ శాస్త్రి**

నేను, ఆంధ్ర విశ్వవిద్యాలయము - **శ్రీ వి.వి. రామనాథం**

మృచ్ఛకటికం - **శ్రీ బేతవోలు రామబ్రహ్మం**

మన ఆంధ్రరత్న - **శ్రీ కరణం సుబ్బారావు**

విశ్వనాథ సౌందర్యదర్శనము - **శ్రీ యు.ఎ. నరసింహమూర్తి**

భవభూతి ఉత్తర రామచరితమ్ - **శ్రీ బేతవోలు రామబ్రహ్మం**

9 సంస్కృత నాటకాలు - కథాపరిచయం - **శ్రీ అద్దంకి శ్రీనివాస్**

తప్తహృదయము - **శ్రీ ఓగేటి పశుపతి**

అమృతవర్షము - **శ్రీ ఉపాధ్యాయుల అప్పల నరసింహమూర్తి**

మా నాయనగారు - **శ్రీ విశ్వనాథ అచ్యుత దేవరాయలు**

మన తెలుగు నవలలు - **శ్రీ కడియాల రామమోహనరాయ్**

తెలుగు నాటకం ఉద్యమ నేపథ్యం - **శ్రీ కందిమళ్ళ సాంబశివరావు**

విదేశ గమనే - **శ్రీ తాడికొండ కె. శివకుమార శర్మ**

లోకం తీరు - **శ్రీ చంద్రుపట్ల తిరుపతి రెడ్డి**

శత సుమాంజలి - **శ్రీ చంద్రుపట్ల తిరుపతి రెడ్డి**

ప్రాచీన సాహిత్యంలో మేరు శిఖరాలు - **సాహిత్య ప్రసంగాల సంకలనం**

గత రెండు శతాబ్దాల తెలుగువారి యశస్సు తెలుగువారు తెలుసుకోవలసిన సంగతులు - సందర్భాలు - **శ్రీ అక్కిరాజు రమాపతి రావు**

పూర్ణాహుతి - విశిష్ట కథల సంపుటి - **శ్రీ పెదిభొట్ల సుబ్బరామయ్య**

ఇవికాక, అజో-విభొ-కందాళం నాటికల సంపుటాలు, ప్రతిభా వైజయంతి - అభినందన వార్షిక విశేష సంచికలు మొదలగునవి



శుభాకాంక్షలతో...
**మెస్సర్స్ ఎ.ఆర్.కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు - దేవగిరి అరవింద్‌రెడ్డి**

## అజో-విభో-కందాళం ఫౌండేషన్‌కు సహకరించిన వ్యక్తులు, సంస్థల వివరాలు

| సంవత్సరం | వ్యక్తులు | (సంస్థ - నగరము) |
|---|---|---|
| 1994 | శ్రీ అక్కిరాజు సుందరరామకృష్ణ,<br>శ్రీ డి.వి. రమణమూర్తి | (విజ్ఞాన దీపిక-హైదరాబాదు) |
| 1995 | కీ॥శే॥ రావూజీ | (రావూజీ బృందం - విశాఖపట్నం) |
| 1996 | కీ॥శే॥ రావూజీ | (రావూజీ బృందం - విజయవాడ) |
| 1997 | కీ॥శే॥ రావూజీ | (రావూజీ బృందం - తిరుపతి) |
| 1998 | శ్రీ శ్రీపాద జిత్‌మోహన్ మిత్రా | (రావూజీ బృందం-రాజమహేంద్రవరం) |
| 1999 | శ్రీ బి. పూర్ణ | (గుంటూరు కళా పరిషత్-గుంటూరు) |
| 2000 | కీ॥శే॥ జడ్. నవనాథరావు | (సిద్ధార్థ లేబొరేటరీస్-నెల్లూరు) |
| 2001 | శ్రీ బొమ్మిడి నారాయణరావు | (అల్లూరి సీతారామరాజు సంగీత నాటక కళాపరిషత్-భీమవరం) |
| 2002 | శ్రీ వై.కె. నాగేశ్వరరావు | (యువకళావాహిని - హైదరాబాదు) |
| 2003 | శ్రీ బి.యస్. ఆర్. మూర్తి | (చైతన్య భారతి - విజయనగరం) |
| 2004 | శ్రీ వాసిరెడ్డి నాగేశ్వర ప్రసాద్<br>శ్రీ కె.యస్.టి. శాయి | (తెనాలి ప్రభాత సంఘం - తెనాలి) |
| 2005 | కీ॥శే॥ దంటు సూర్యారావు | (యంగ్‌మెన్స్ హ్యాపీక్లబ్ - కాకినాడ) |
| 2006 | శ్రీ శ్రీపాద కుమారశర్మ | (ఇందూరు కళావాహిని - నిజామాబాద్) |
| 2007 | శ్రీ పూర్ణా సత్యం | (చీరాల కళా సమాఖ్య - చీరాల) |
| 2008 | కీ॥శే॥ కొండముది శ్రీరామచంద్రమూర్తి,<br>శ్రీ కొల్లి మోహనరావు | (మిత్రమండలి - ఏలూరు) |
| 2009 | శ్రీ ఆలూరు వెంకటయ్య | (సవేరా ఆర్ట్స్ - కడప) |
| 2010 | కీ॥శే॥ పందిళ్ళ శేఖర్‌బాబు | (తెలంగాణ డ్రమెటిక్ అసోసియేషన్ - హైదరాబాదు, వరంగల్) |
| 2011 | శ్రీ కోన హేమచంద్ | (కోన ప్రభాకరరావు కళా పరిషత్ - బాపట్ల) |
| 2012 | శ్రీ ఎల్. రామలింగస్వామి,<br>శ్రీ చిట్టి వెంకటరావు,<br>శ్రీ పన్నాల నరసింహమూర్తి | (శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య - శ్రీకాకుళం) |
| 2013 | శ్రీ జి. నారాయణస్వామి,<br>శ్రీ ఎ. నరసింహమూర్తి | (లలిత కళాపరిషత్) |
| 2014 | శ్రీ అంబటి మురళీకృష్ణ,<br>శ్రీ వై.యస్. కృష్ణేశ్వరరావు | (రసఝరి - పొన్నూరు) |
| 2015 | శ్రీ దాడి రత్నాకర్,<br>శ్రీ కె.యమ్. నాయుడు | (డైమండ్ హిట్స్ - అనకాపల్లి) |
| 2016 | శ్రీ చెరుకూరి కాంతయ్య | (చిలకలూరిపేట కళాపరిషత్ + సి.ఆర్. క్లబ్, చిలకలూరిపేట) |
| 2017 | శ్రీ సిహెచ్. విజయప్రకాష్<br>శ్రీ కె. వీర్రాజు | (శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ & కల్చరల్ అసోసియేషన్-పాయకరావుపేట) |

శుభాకాంక్షలతో...
మెస్సర్స్. శ్రీ భావన కిరణ్ కన్‌స్ట్రక్షన్స్, గుంటూరు. వేదాంతం వెంకట వినోద్ కిరణ్

## 2018 PROGRAMME COMMITTEE

Chairman : **Sri Pinnamaneni Mruthyunjaya Rao,** Guntur

Convener : **Dr. D.S.N. Murthy,** Hyderabad

Principal Cordinator : **Sri Ambati Murali Krishna,** Bapatla

## MEMBERS

Souvenir :

**Sri Modugula Ravi Krishna**

Seminars :

**Sri Nandiraju Vijay Kumar**
**Sri Purna Satyam**

Reception :

**Sri K. Sridhar Reddy**
**Sri J. Koteswara Sarma**

Scrutiny of Plays :

**Sri Karanam Suresh**
**Sri Goparaju Vijay**

Stage Management :

**Sri Chalasani Krishna Prasad**
**Sri Nusumu Koti Siva**
**Sri B. Rama Krishna**
**Sri M. Balachandar**

Auditorium :

**Sri Sk. Hussain**
**Sri M. Gnana Prasad**

Hospitality :

**Sri S. Balachandar**
**Sri L. Ramalinga Swamy**
**Sri Chitti Venkata Rao**

Transportation :

**Sri G.V.G. Sankar**
**Sri M. Srinivasa Reddy**

Local Arrangements :

**Sri M. Karthik**

Public Relations :

**Sri Nusumu Nagabhushanam**
**Sri Chitram Anji Babu**

AVKF Publications :

**Sri K. Janki Ramacharyulu**
**Sri A.V. Prasad**
**Sri B. Narasimha Rao (Bujji)**

